# ప్రజాక్షేత్రం

PRAJA KSHETRAM

ప్రతీ క్షణం.. ప్రజల పక్షం




రిపోర్టర్లు కావలెను

ప్రజాక్షేత్రం

కాల్ : 9177920459



సంపుటి: 01 | సంచిక: 278 | హైదరాబాద్ | మంగళవారం | 25-03-2025 | పేజీలు: 08

# ఆశా వర్కర్లు చేసిన నేరం అదేనా..?

ఆశా వర్కర్ల అరెస్టులపై బీఆర్ఎస్ తీవ్ర వ్యతిరేకత

కేసీఆర్ పాలనలో గౌరవం

**కాంగ్రెస్ పాలనలో అణచివేత**

హామీల అమలుకు ఇంకా ఎంతకాలం?

**రేవంత్ రెడ్డిని ప్రశ్నించిన హరీష్ రావు**

తెలంగాణ బ్యూరో, మార్చి 24(ప్రజాక్షేత్రం)::

మాజీ మంత్రి హరీష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తీవ్రంగా విరుచుకుపడ్డారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆశా వర్కర్లను అరెస్టు చేయడాన్ని ఖండిస్తూ, తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. “అభయహస్తం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం వేతనాలు పెంచాలని అడగడమే ఆశాలు చేసిన నేరమా?” అని ప్రశ్నించారు. వందల సంఖ్యలో పోలీసులను మోహరించి, బలవంతంగా వాహనాల్లో ఎక్కించి మిగతా 2వ పేజీలో

## సాగునీటి ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసిందే బీఆర్ఎస్..

పార్లమెంట్ స్థానాల్లో బీఆర్ఎస్ డిపాజిట్ కోల్పోయింది..

కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకో.. లేదంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటారు..



02

## ఎస్ఎల్‌బీసీ సహాయక చర్యలపై సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు..

సహాయక చర్యలు నిరంతరంగా కొనసాగించాలని సీఎం ఆదేశం

సీనియర్ ఐఏఎస్ అధికారి నియామకానికి ఆదేశం

కేంద్ర అనుమతులపై సీఎం దృష్టి



02

## కాంగ్రెస్ పాలనలో పల్లెలన్నీ ధ్వంసం

సర్పంచులు లేక ఇబ్బందులు

గ్రామాల్లో పారిశుధ్యం అస్తవ్యస్తం

కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ విమర్శలు



02

## ఎంఎంటీఎస్ రైలులో యువతిపై అత్యాచారయత్నం..

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆగ్రహం

రైల్వే ఎస్పీతో ఎమ్మెల్సీ కవిత సంభాషణ

"మహిళల భద్రతపై ప్రభుత్వం విఫలమైంది" –ఎమ్మెల్సీ కవిత

దాడి ఘటనపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్



02

## రాష్ట్రంలో మహిళలకు భద్రత లేదు.. షీ టీమ్స్ ఏం చేస్తున్నాయి..!

ఎంఎంటీఎస్ ట్రైన్ లో మహిళ పై అత్యాచారయత్నం..

బస్సుల్లో, ట్రైన్ లలో కూడా మహిళలకు భద్రత కరువైంది..

రాష్ట్రంలో షీ టీమ్స్ ఏం చేస్తున్నాయి: మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి



02

## రాష్ట్రంలో శాంతి భద్రతలు దారుణం..

02

యువతిపై అత్యాచారయత్నం జరిగిన ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి

## ప్రగల్భాలు పలకడం ఆపి, భద్రత కల్పించండి..

02

- ఎంఎంటీఎస్‌లో యువతిపై అత్యాచారం..
- ఇందిరమ్మ రాజ్యంలో ప్రశ్నార్థకంగా మహిళల భద్రత : హరీశ్‌రావు

## బెట్టింగ్ యాప్స్.. మూలాలపై గురి!

బెట్టింగ్ యాప్స్ కేసులో కీలక మలుపు

యాప్ నిర్వహకులే టార్గెట్‌గా పోలీసులు చర్యలు

19 మంది యాప్ ఓనర్లపై కేసులు



02

## ఏ కారణంతో నన్ను సస్పెండ్ చేశారు..

- నా సస్పెండ్ పై ఇప్పటి వరకు బులిటెన్ ఇవ్వలేదు..
- తనను రావొద్దు అనడానికి ఎలాంటి పరిమితి ఉందంటూ ఆగ్రహం..
- ఏ కారణంతో నన్ను సస్పెండ్ చేశారని ప్రశ్నించిన మాజీంత్రి జగదీశ్ రెడ్డి..



02

దక్షిణాది రాష్ట్రాల్లో కొనసాగుతున్న

## డీలిమిటేషన్ రచ్చ

రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో తీర్మానం

25 ఏళ్ల పాటు వాయిదా వేయాలని తీర్మానంలో డిమాండ్



02


www.PrajaKshetramdaily.com

WWW.PRAJAKSHETRAMDAILY.COM

# ఆశా వర్కర్లు చేసిన నేరం అదేనా..?

మొదటిపేజి తరువాయి

పోలీస్ స్టేషన్లకు తరలించడం దుర్మార్గమన్నారు. హరీష్‌రావు మాట్లాడుతూ, కేసీఆర్ ఆశా వర్కర్లకు గౌరవం పెంచారని, మూడు సార్లు వారి పారితోషికాలను పెంచారని తెలిపారు. తెలంగాణ ఏర్పాటుకు ముందు వేతనం రూ.1500 మాత్రమే ఉండగా, కేసీఆర్ పాలనలో అది రూ.9750కు పెరిగిందని గుర్తుచేశారు. వారి పనితీరును మెరుగుపరిచేందుకు ఉచిత మొబైల్ ఫోన్లు అందించారని, ఫోన్ బిల్లులు కూడా ప్రభుత్వం చెల్లించిందన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ మాత్రం ఆశా వర్కర్లపై అణచివేత పాలన కొనసాగిస్తున్నదని, వారి హక్కుల కోసం శాంతియుతంగా నిరసన తెలిపినందుకు అరెస్టులు చేయడం దుర్మార్గమన్నారు. “ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు దక్కుతున్న గౌరవం ఇదేనా?” అంటూ హరీష్ రావు ప్రశ్నించారు.

15 నెలల పాలన పూర్తయిందని, రెండు పూర్తి స్థాయి బడ్జెట్లు ప్రవేశపెట్టారని, అయినా హామీలు అమలు చేయకపోవడంపై హరీష్ రావు విమర్శలు గుప్పించారు. హామీల అమలుకు ఇంకా ఎంతకాలం పట్టనుందని సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. “ఇచ్చిన హామీ నెరవేర్చేదాకా ఆశా వర్కర్ల పోరాటానికి బిఆర్ఎస్ అండగా ఉంటుంది” అని హరీష్‌రావు స్పష్టం చేశారు.

## సాగునీటి ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసిందే బీఆర్ఎస్..

- పార్లమెంట్ స్థానాల్లో బీఆర్ఎస్ డిపాజిట్ కోల్పోయింది..
- కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకో.. లేదంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటారు..



హైదరాబాద్ మార్చి 24(ప్రజాక్షేత్రం): నల్లగొండ జిల్లాలో పర్యటించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఎన్టీవీతో మాట్లాడుతూ.. కేటీఆర్ సిగ్గులేకుండా మాట్లాడుతున్నాడు.. పార్లమెంట్ స్థానాల్లో డిపాజిట్లు కోల్పోయారు అని మండిపడ్డారు. కేటీఆర్ కు SLBC ఎక్కడుందో కూడా తెలియదు అన్నారు. ప్రభాకర్ రావును విదేశాల్లో దాచిపెట్టింది బీఆర్ఎస్ అని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ నేతలు ఫోన్ ట్యాపింగ్ చేయరు.. అమెరికాకు పారిపోవాల్సిన అవసరం కాంగ్రెస్ నేతలకు రాదని చెప్పుకొచ్చారు.

ఇక, బీఆర్ఎస్ నేతలు కోర్టుల చుట్టూ తిరుగుతున్నారు అని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకో.. ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే చూస్తూ ఊరుకోమన్నారు. గత పదేళ్లలో సాగునీటి ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసిందే బీఆర్ఎస్ పార్టీ అని పేర్కొన్నారు ఎస్ఎల్బీసీ లో ప్రమాదం బాధాకరం..10 ఏళ్లు రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్ తమ ఉనికి కోల్పోతుందని తెలిపారు. ధాన్యం కొనుగోళ్లు పూర్తైన రెండు, మూడు రోజుల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు పడతాయి.. రైతులను ఇబ్బంది పెట్టే మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకుంటాం.. బీఆర్ఎస్ నల్లగొండ జిల్లా సాగునీటి ప్రాజెక్టును పూర్తి చేసి ఉంటే సాగునీటి కష్టాలు తప్పేవి అని మంత్రి వెంకట్ రెడ్డి అన్నారు.

## ఏ కారణంతో నన్ను సస్పెండ్ చేశారు..

- నా సస్పెండ్ పై ఇప్పటి వరకు బులిటెన్ ఇవ్వలేదు..
- తనను రావొద్దు అనడానికి ఎలాంటి పరిమితి ఉందంటూ ఆగ్రహం..
- ఏ కారణంతో నన్ను సస్పెండ్ చేశారని ప్రశ్నించిన మాజీమంత్రి జగదీశ్ రెడ్డి..

హైదరాబాద్ మార్చి 24(ప్రజాక్షేత్రం): తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాలు ఇష్టారీతిన నిర్వహిస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి ఆరోపించారు. ఈనెల 27 వరకు బడ్జెట్ సమావేశాలకు హాజరుకాకుండా స్పీకర్ ఆయనపై వేటు పడిన సంగతి తెలిసిందే. అయినా సోమవారం జగదీశ్ రెడ్డి అసెంబ్లీకి వచ్చారు. అయితే సభ లోపలికి వెళ్లకుండా చీఫ్ మార్షల్ అడ్డుకున్నారు. తన సస్పెన్షన్‌పై ఇంతవరకు ఎలాంటి బులెటిన్ ఇవ్వలేదని, అలాంటప్పుడు సస్పెండ్ చేశారనడానికి ఆధారాలు ఏమున్నాయని ఆయన ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ‘నన్ను ఏ కారణంతో సస్పెండ్ చేశారు. దీనిపై ఇప్పటివరకు ఎలాంటి బులెటిన్ విడుదల చేయలేదు. సస్పెండ్ చేశారో లేదో కనీసం ఆధారాలు లేవు. బులెటిన్ ఇస్తే నేను రాను. లేదంటే సభాపతిని కలుస్తా. నేను కోర్టుకు వెళ్తానన్న భయంతో బులెటిన్ ఇవ్వట్లేదు. ఎలాంటి రాజ్యాంగ విలువలు, నిబంధనలు పాటించకుండా సమావేశాలను నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ అరాచకత్వానికి ఇది పరాకాష్ట. మంత్రులు జవాబివ్వలేక ప్రశ్నోత్తరాలు రద్దు చేస్తున్నారు.’ అని జగదీశ్ రెడ్డి దుయ్యబట్టారు. నల్లగొండ జిల్లా మంత్రులు దావత్‌లకు కూడా ప్రభుత్వ హెలికాప్టర్లలో వెళ్తున్నారని జగదీశ్‌రెడ్డి విమర్శించారు. ఒక గంట ప్రయాణానికి కూడా హెలికాప్టర్‌లో వెళ్తున్నారని అన్నారు. నిన్న జాన్‌పాడ్‌లో దావత్‌కు కూడా జానారెడ్డి హెలికాప్టర్‌లో వచ్చారని చెప్పారు. అసెంబ్లీలో ప్రశ్నలకు సమాధానం చెప్పలేక క్వశ్చన్ అవర్ రద్దు చేస్తున్నారని అన్నారు. ప్రజల సమస్యలపై శాసనసభలో లేవనెత్తిన ప్రశ్నలకు జవాబు లేదని ఆరోపించారు. పవర్ ప్లాంట్‌లో రాత్రి 10.15 గంటలకు ప్రమాదం జరిగితే.. తానే ముందు చేరుకున్నానని చెప్పారు. తాము చనిపోయిన కుటుంబాలకు ఆర్థిక సాయం చేయడంతోపాటు వారికి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కూడా కల్పించామని అన్నారు. ఈ ప్రభుత్వ దుర్మార్గపు చర్యల వలన చనిపోయిన వారి కుటుంబాలు ఎంతో ఇబ్బందులు పడుతున్నాయని చెప్పారు.

## ఎస్ఎల్‌బీసీ సహాయక చర్యలపై సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు..

- సహాయక చర్యలు నిరంతరంగా కొనసాగించాలని సీఎం ఆదేశం
- సీనియర్ ఐఏఎస్ అధికారి నియామకానికి ఆదేశం
- కేంద్ర అనుమతులపై సీఎం దృష్టి

హైదరాబాద్ మార్చి 24(ప్రజాక్షేత్రం): తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాలు ఇష్టారీతిన నిర్వహిస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి ఆరోపించారు. ఈనెల 27 వరకు బడ్జెట్ సమావేశాలకు హాజరుకాకుండా స్పీకర్ ఆయనపై వేటు పడిన సంగతి తెలిసిందే. అయినా సోమవారం జగదీశ్ రెడ్డి అసెంబ్లీకి వచ్చారు. అయితే సభ లోపలికి వెళ్లకుండా చీఫ్ మార్షల్ అడ్డుకున్నారు. తన సస్పెన్షన్‌పై ఇంతవరకు ఎలాంటి బులెటిన్ ఇవ్వలేదని, అలాంటప్పుడు సస్పెండ్ చేశారనడానికి ఆధారాలు ఏమున్నాయని ఆయన ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ‘నన్ను ఏ కారణంతో సస్పెండ్ చేశారు. దీనిపై ఇప్పటివరకు ఎలాంటి బులెటిన్ విడుదల చేయలేదు. సస్పెండ్ చేశారో లేదో కనీసం ఆధారాలు లేవు. బులెటిన్ ఇస్తే నేను రాను. లేదంటే సభాపతిని కలుస్తా. నేను కోర్టుకు వెళ్తానన్న భయంతో బులెటిన్ ఇవ్వట్లేదు. ఎలాంటి రాజ్యాంగ విలువలు, నిబంధనలు పాటించకుండా సమావేశాలను నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ అరాచకత్వానికి ఇది పరాకాష్ట. మంత్రులు జవాబివ్వలేక ప్రశ్నోత్తరాలు రద్దు చేస్తున్నారు.’ అని జగదీశ్ రెడ్డి దుయ్యబట్టారు. నల్లగొండ జిల్లా మంత్రులు దావత్‌లకు కూడా ప్రభుత్వ హెలికాప్టర్లలో వెళ్తున్నారని జగదీశ్‌రెడ్డి విమర్శించారు. ఒక గంట ప్రయాణానికి కూడా హెలికాప్టర్‌లో వెళ్తున్నారని అన్నారు. నిన్న జాన్‌పాడ్‌లో దావత్‌కు కూడా జానారెడ్డి హెలికాప్టర్‌లో వచ్చారని చెప్పారు. అసెంబ్లీలో ప్రశ్నలకు సమాధానం చెప్పలేక క్వశ్చన్ అవర్ రద్దు చేస్తున్నారని అన్నారు. ప్రజల సమస్యలపై శాసనసభలో లేవనెత్తిన ప్రశ్నలకు జవాబు లేదని ఆరోపించారు. పవర్ ప్లాంట్‌లో రాత్రి 10.15 గంటలకు ప్రమాదం జరిగితే.. తానే ముందు చేరుకున్నానని చెప్పారు. తాము చనిపోయిన కుటుంబాలకు ఆర్థిక సాయం చేయడంతోపాటు వారికి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కూడా కల్పించామని అన్నారు. ఈ ప్రభుత్వ దుర్మార్గపు చర్యల వలన చనిపోయిన వారి కుటుంబాలు ఎంతో ఇబ్బందులు పడుతున్నాయని చెప్పారు.

## కాంగ్రెస్ పాలనలో పల్లెలన్నీ ధ్వంసం

- సర్పంచులు లేక ఇబ్బందులు
- గ్రామాల్లో పారిశుధ్యం అస్తవ్యస్తం
- కాంగ్రెస్ ప్రభుత్వం కేటీఆర్ విమర్శలు



హైదరాబాద్ మార్చి 24(ప్రజాక్షేత్రం): కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పాలనలో పల్లెలన్నీ ధ్వంసమవుతున్నాయని ఆయన మండిపడ్డారు. పారిశుధ్య వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని ధ్వజమెత్తారు. పల్లెలను పట్టించుకునే నాథుడు లేడు అని విమర్శించారు కేటీఆర్. రాష్ట్ర వ్యాప్తంగా పల్లెల్లో నెలకొన్న సమస్యలపై కేటీఆర్ స్పందించారు. అమ్మ పెట్టదు.. అడుక్క తిననివ్వదు.. అన్న చందంగా కాంగ్రెస్ పాలన ఉందని కేటీఆర్ పేర్కొన్నారు. పల్లెలు నాడు కేసీఆర్ పాలనలో ప్రగతి బాట పడితే.. నేడు 15 నెలల కాంగ్రెస్ పాలనలో అధోగతి బాట పట్టాయన్నారు. 14 నెలలుగా సర్పంచులు లేక కేంద్రం నుండి నిధులు ఆగిపోయాయని, రాష్ట్ర ప్రభుత్వం కూడా పట్టించుకోవడం లేదని ధ్వజమెత్తారు. 12,754 గ్రామ పంచాయతీల్లో పాలన పడకేసిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్వాకంతో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారిందన్నారు. నాడు పచ్చబడ్డ పల్లెలు.. నేడు ఎండుతున్నాయి. తాగునీటికి గోస వచ్చిందన్నారు. వీధి దీపాలు వెలగడం లేదన్నారు. హరితహారం మొక్కల హాహాకారాలు.. పంచాయతీల నిర్వహణకు కార్యదర్శుల ఆపసోపాలు పాడుతున్నారని పేర్కొన్నారు. నాడు గ్రామాల కోసం పల్లె ప్రగతి.. పట్టణాల కోసం పట్టణ ప్రగతి నిర్వహించామని కేటీఆర్ తెలిపారు. హరితహారంలో మొక్కలు నాటించి గ్రామ పంచాయతీల్లో పారిశుధ్యం నిర్వహణ, మొక్కల సంరక్షణకు ట్రాక్టర్ల ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. వైకుంఠధామాలు, పల్లెప్రకృతి వనాల ఏర్పాటుతో దేశానికే అదర్శంగా నిలిచి అవార్డులు అందుకున్న తెలంగాణ పల్లెలు.. నేడు కాంగ్రెస్ పాలనలో నిర్లక్ష్యంతో నిధులు లేక వెల వెలబోతున్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. జాగో తెలంగాణ జాగో అని కేటీఆర్ నినదించారు.

## దక్షిణాది రాష్ట్రాల్లో కొనసాగుతున్న డీలిమిటేషన్ రచ్చ

- రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో తీర్మానం
- 25 ఏళ్ల పాటు వాయిదా వేయాలని తీర్మానంలో డిమాండ్

హైదరాబాద్ మార్చి 24(ప్రజాక్షేత్రం): దక్షిణాది రాష్ట్రాల్లో డీ లిమిటేషన్ రచ్చ కొనసాగుతుంది. నియోజకవర్గాల పునర్విభజన అంశంపై సోమవారం రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో తీర్మానం ప్రవేశపెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ అంశంపై తెలంగాణ సహా దక్షిణాది రాష్ట్రాలకు తీరని అన్యాయం జరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నది. సభ్యుల ఆమోదం అనంతరం నివేదికను కేంద్ర ప్రభుత్వానికి పంపనున్నట్లు తెలిసింది. తీర్మానాన్ని సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్నారు. అయితే 25 ఏళ్ల పాటు డీలిమిటేషన్ వాయిదా వేయాలని ఈ తీర్మానంలో డిమాండ్ చేస్తున్నారు. ఒక్క బీజేపీ పార్టీ తప్పా మిగతా అన్ని పార్టీలు ఏక కంఠంతో ఈ తీర్మానాన్ని వ్యతిరేకిస్తున్నట్లు సమాచారం. ఇదే అంశంపై హైదరాబాద్‌లో త్వరలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయనున్నట్లు పార్టీ వర్గాలు అనుకుంటున్నాయి.

## ఎంఎంటీఎస్ రైలులో యువతిపై అత్యాచారయత్నం..

- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆగ్రహం
- రైల్వే ఎస్పీతో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంభాషణ
- "మహిళల భద్రతపై ప్రభుత్వం విఫలమైంది" – ఎమ్మెల్సీ కవిత
- దాడి ఘటనపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్

హైదరాబాద్ మార్చి 24(ప్రజాక్షేత్రం):



హైదరాబాద్ ఎంఎంటీఎస్ రైలులో యువతిపై జరిగిన అత్యాచారయత్న ఘటనపై ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. బాధిత యువతి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుంటూ, మహిళల భద్రతపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై తీవ్ర స్పందన తెలియజేసిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, రైల్వే ఎస్పీ చందన దీప్తితో ఫోన్‌లో మాట్లాడారు. యువతిపై జరిగిన దాడి ఘటన గురించి పూర్తిగా వివరాలు తెలుసుకున్నారు. తనను రక్షించుకునేందుకు రన్నింగ్ ట్రైన్‌లో నుంచి దూకిన యువతి ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు.

ఈ ఘటనపై స్పందిస్తూ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. “రాష్ట్రంలో ఇలాంటి సంఘటనలు తరచూ జరుగుతున్నాయి. మహిళలకు భద్రత కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది,” అని మండిపడ్డారు. “మేము ఎన్నిసార్లు మహిళల భద్రతపై ప్రభుత్వాన్ని హెచ్చరించినా, ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఇది అదే నిర్లక్ష్య ధోరణికి నిదర్శనం. ఇప్పుడు మరో యువతి దాడికి గురైంది,” అని ఆందోళన వ్యక్తం చేశారు.

ఎంఎంటీఎస్ ఘటన రాష్ట్రంలో మహిళల భద్రతపై పెద్ద ప్రశ్నలు లేవనెత్తుతోందని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. “ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలి,” అని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై పోలీసులు ఇప్పటికే దర్యాప్తు ప్రారంభించారు. బాధిత యువతికి మెరుగైన వైద్యం అందించాలని, నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె స్పష్టం చేశారు.

## రాష్ట్రంలో మహిళలకు భద్రత లేదు.. షీ టీమ్స్ ఏం చేస్తున్నాయి..!

- ఎంఎంటీఎస్ ట్రైన్ లో మహిళపై అత్యాచారయత్నం..
- బస్సులలో, ట్రైన్ లలో కూడా మహిళలకు భద్రత కరువైంది..
- రాష్ట్రంలో షీ టీమ్స్ ఏం చేస్తున్నాయి: మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి

హైదరాబాద్ మార్చి 24(ప్రజాక్షేత్రం):

మేడ్చల్ లో ఎంఎంటీఎస్ ట్రైన్ లో మహిళపై అత్యాచారయత్న ఘటనపై మాజీ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి స్పందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్రంలో మహిళలకు భద్రత లేదన్నారు. మహిళ కోచ్ లోకి నిందితుడు ప్రవేశించి అత్యాచారం యత్నం చేశాడు.. ఆగంతుకుడు నుంచి తప్పించుకునేందుకు బాధితురాలు ట్రైన్ లోపలి నుంచి కిందకు దూకింది అని పేర్కొనింది. అమ్మాయికి గాయాలు పాలై చికిత్స కొనసాగుతుంది.. బస్సుల్లో, ట్రైన్స్ లో కూడా మహిళలు భద్రత కరువైంది అని ఆరోపించింది. మహిళలపై అత్యాచారం కేసులు, క్రైమ్ రేట్ 22 శాతం పెరిగినట్లు పలు నివేదికలు చెపుతున్నాయని సబితా ఇంద్రా రెడ్డి తెలిపింది.

అయితే, మహిళల భద్రతపై రాష్ట్ర పోలీసులు చర్యలు తీసుకోవాలి అని సబితా ఇంద్రా రెడ్డి డిమాండ్ చేసింది. తక్షణమే బాధితురాలని ప్రభుత్వం ఆదుకోవాలి అన్నారు. ఇక, రాష్ట్రంలో షీ టీమ్స్ ఏమి చేస్తున్నాయి.. కమాండ్ కంట్రోల్ సెంటర్ ను రాజకీయ వేదిక చేశారు.. వెంటనే, కమాండ్ కంట్రోల్ సెంటర్ పోలీసులకు వదిలేయాలి అన్నారు. లక్ష కెమెరాలు కమాండ్ కంట్రోల్ నుంచి పర్యవేక్షణ చేయవచ్చు.. కానీ, సెక్రటేరియట్ లో జరగాల్సిన కార్యకలాపాలు కమాండ్ కంట్రోల్ లో చేస్తున్నారు.. కంట్రోల్ ను పోలీసులకి అప్పగించి, శాంతి భద్రతలు కాపాడాలని మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి వెల్లడించింది.



## రాష్ట్రంలో శాంతి భద్రతలు దారుణం..

- యువతిపై అత్యాచారయత్నం జరిగిన ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి

హైదరాబాద్ మార్చి 24(ప్రజాక్షేత్రం):నిన్న ఎంఎంటీఎస్ రైలులో ఓ యువతిపై అత్యాచారయత్నం జరిగిన ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. అత్యాచాయత్నం నుంచి తనను తాను రక్షించుకునేందుకు ఓ యువతి ఎంఎంటీఎస్ రైలు నుంచి కిందకు దూకాల్సి వచ్చిందన్నారు. ఈ ఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని కేటీఆర్ పేర్కొన్నారు.

ఈ ఘటనపై త్వరగా విచారణను పూర్తి చేయాలని కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌కు కేటీఆర్ అభ్యర్థించారు. తెలంగాణ పోలీసులు, మహిళా శిశు సంక్షేమ మంత్రిత్వ శాఖ కూడా బాధితురాలికి అన్ని విధాలా అండగా ఉండాలన్నారు. ఈ ఘటన రైల్వే పోలీసుల పరిధిలో ఉన్నప్పటికీ.. ఇది రాష్ట్ర ప్రభుత్వానికి ఒక మేల్కొలుపు లాంటిది అని చెప్పారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు దారుణంగా ఉన్నాయని కేటీఆర్ పేర్కొన్నారు.



## ప్రగల్భాలు పలకడం ఆపి, భద్రత కల్పించండి..

- ఎంఎంటీఎస్‌లో యువతిపై అత్యాచారం..
- ఇందిరమ్మ రాజ్యంలో ప్రశ్నార్థకంగా మహిళల భద్రత : హరీశ్‌రావు




హైదరాబాద్ మార్చి 24(ప్రజాక్షేత్రం): ఎంఎంటీఎస్ రైలులో జరిగిన ఘటన పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం సిగ్గుతో తలదించుకోవాలని, ప్రగల్భాలు పలకడం ఆపి, మహిళల ప్రాణాలకు భద్రత కల్పించాలని మాజీమంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. నిన్న రాత్రి ఓ మహిళ ఎంఎంటీఎస్ రైలులో ప్రయాణిస్తున్న సమయంలో ఓ నిందితుడు ఆమెపై అత్యాచార యత్నానికి పాల్పడ్డాడు. నిందితుడి నుంచి తప్పించుకునేందుకు ఆ మహిళ కదులుతున్న ఎంఎంటీఎస్ రైలు నుంచి దూకేసింది. దీంతో తీవ్ర గాయాల పాలైన మహిళను గాంధీ ఆసుపత్రిలో చేర్పించి, వైద్యం అందిస్తున్నారు.

దీనిపై ట్విట్టర్ లో స్పందించిన హరీష్ రావు.. ప్రభుత్వంపై ఫైర్ అయ్యారు. ఘటనపై ఆయన.. నిన్న సాయంత్రం ఎంఎంటీఎస్ రైలులో ఉద్యోగినిపై జరిగిన అత్యాచారయత్నం ఘటన యావత్ తెలంగాణ సమాజాన్ని కలిచివేసిందని, రాష్ట్ర రాజధానిలో ఇలాంటి దారుణాలు జరుగుతుంటే, ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం, రైల్వే సిబ్బంది ఏం చేస్తున్నట్లు? అని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. అలాగే ఆ కీచకుడి నుండి తనను తాను కాపాడుకోవడం కోసం రైలు నుంచి దూకి తీవ్రంగా గాయపడి, గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆ ఆడబిడ్డ దీన స్థితికి ఎవరు బాధ్యులు? అని ప్రశ్నించారు. ఇందిరమ్మ రాజ్యంలో మహిళల భద్రత ప్రశ్నార్థకంగా మారడం సిగ్గుచేటని, గతేడాదితో పోలిస్తే, ఈ ఏడాదిలో అత్యాచారం కేసులు 29% పెరుగుదలతో 2945 కేసులు నమోదైనట్లు సాక్షాత్తు డీజీపీ ప్రకటించారని తెలిపారు.

అంటే సగటున ప్రతి నెలా 250 అత్యాచార కేసులు నమోదవుతున్న దారుణమైన పరిస్థితి ఏర్పడిందని, ప్రతీ రోజూ రాష్ట్రంలో మహిళలు అత్యాచారాలు, హత్య, వేధింపులకు గురవుతుంటే ప్రభుత్వం చేతులు ముడుచుకు చూస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక మహిళలకు భద్రత కల్పించడంలో దారుణంగా విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం సిగ్గుతో తలదించుకోవాలని, హోంమంత్రిగా కూడా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో శాంతి భద్రతలు పడిపోవడానికి మీ చేతగాని పాలనే కారణమని ఘాటు వ్యాఖ్యలు చేశారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేస్తామని ప్రగల్భాలు పలకడం కాదు, ముందు మహిళల ప్రాణాలకు భద్రత కల్పించండి అని బీఆర్ఎస్ నేత కోరారు.

## బెట్టింగ్ యాప్స్.. మూలాలపై గురి!

- బెట్టింగ్ యాప్స్ కేసులో కీలక మలుపు
- యాప్ నిర్వహకులే టార్గెట్‌గా పోలీసులు చర్యలు
- 19 మంది యాప్ ఓనర్లపై కేసులు




హైదరాబాద్ మార్చి 24(ప్రజాక్షేత్రం): బెట్టింగ్ యాప్ ల మూలాలపై పోలీసులు గురిపెట్టారు. ఇప్పటి వరకు యాప్‌ను ప్రమోట్‌ చేసిన సెలబ్రిటీలకు నోటీసులు ఇచ్చి కేసులు నమోదు చేసిన పోలీసులు.. ఇప్పుడు యాప్ ల యజమానులపై చర్యలకు రెడీ అయ్యారు. మొత్తం 19 మంది బెట్టింగ్ యాప్ ఓనర్లపై మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. జంగిల్ రమ్మి డాట్ కామ్, ఏ 23, యోలో 247, ఫెయిర్ ప్లే, జీత్‌విన్, విబుక్, తాజ్ 77, వివి బుక్, ధనిబుక్ 365, మామ247, తెలుగు365, ఎస్365, జై365, జెట్ఎక్స్, పరిమ్యాచ్, తాజ్777బుక్, ఆంధ్రా365 యజమానులపై కేసులు నమోదు చేసినట్లు సమాచారం. ఇప్పటికే సినీ ప్రముఖులు, ఇన్ఫ్లూయెన్సర్లు సహా 25 మందిపై కేసు నమోదు చేశారు. తాజాగా యాప్‌ల యజమానులపై కేసులు చేసి మొత్తం 19 మందిని నిందితులుగా చేర్చి విచారణ చేపట్టనున్నారు. ఇందుకోసం కేసులో కొత్త సెక్షన్లను జోడిస్తున్నారు.బెట్టింగ్‌యాప్‌ల ప్రమోషన్వ్యవహారం ఇరు తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించింది. పలువురు ఇన్ఫ్లూయెన్సర్లపై కేసులు నమోదు చేసిన పోలీసులు వారిని విచారణకు పిలుస్తున్నారు. వారిలో యాంకర్లు, యూట్యూబర్స్ ఉన్నారు. బెట్టింగ్ యాప్ ల ప్రమోషన్లలో ప్రకాష్‌రాజ్ వంటి ప్రముఖులు కూడా ఉండడం అందరి దృష్టి దీనిపై మరలింది. అయితే తిమింగలాలను వదిలేసి.. చిన్న చేపలను పట్టుకుంటున్నారనే విమర్శలకు కూడా వచ్చాయి. ఈ యాప్ ల వల్ల నష్టపోయిన యువతలో కొంతమంది ఆత్మహత్యలకు పాల్పడ్డారు. చట్టవిరుద్ధమైన ఈ యాప్‌ను వాడి వందలాదిమంది రోడ్డున పడ్డారు. యాప్‌ల ప్రమోటర్లపై కేసులు నమోదు చేయడంతో పోలీసులు దీనిని సీరియస్‌గా తీసుకున్నారని అంతా భావిస్తున్నారు. ఈ క్రమంలో బెట్టింగ్‌యాప్ నిర్వాహకులపై కూడా కేసులు నమోదు చేయడం సంచలనం రేకెత్తించింది. బెట్టింగ్ మూలాలను తుడిచి వేయాలనే సంకల్పంతో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. సెలబ్రిటీలను సాక్షులుగా మార్చి యజమానులను అరెస్టు చేయాలని భావిస్తున్నట్లు సమాచారం.

# శ్రీవాణి పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు




- **వివిధ పాత్రల్లో ఆకట్టుకున్న విద్యార్థుల నృత్యాలు.**
- **ఆట పాటలతో అలరించిన ఉపాధ్యాయులు.**
- **ఉత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం.**

**పెద్దేముల్ మార్చి 24(ప్రజాక్షేత్రం):** పెద్దేముల్ మండల కేంద్రంలోని శ్రీవాణి విద్యా మందిర్ ప్రైవేట్ పాఠశాలలో సోమవారం వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్టేజ్ అలంకరణ, విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రత్యేకంగా ఆహ్వానించి వారికి ఒక క్రమ పద్ధతిలో కుర్చీలు ఏర్పాటు చేసి పాఠశాల సిబ్బంది మొత్తం ఘన స్వాగతం పలికారు. ఈ నేపథ్యంలో పాఠశాల ప్రాంగణం మొత్తం ఉపాధ్యాయులు విద్యార్థుల ఆట పాటలు, డ్రాయింగ్, సైన్స్ ప్రాజెక్టులు, వివిధ రకాలైన సాంస్కృతిక కార్యక్రమాలతో, ఉపన్యాసాలతో పాఠశాల ప్రాంగణం మార్మోగింది. ఈ సమయంలో వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకొని విద్యార్థులకు వివిధ రకాల ఆట పోటీలను నిర్వహించారు. దీంట్లో భాగంగా ఉత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు పాఠశాల కరస్పాండెంట్ రవి, నర్శిములు, హెడ్మాస్టర్ గోపాల్ చేతుల మీదుగా ప్రదానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెడ్మాస్టర్ గోపాల్ మాట్లాడుతూ.. విద్యార్థులకు చదువుతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. దాంట్లో భాగంగానే విద్యార్థుల ఆనందం కోసం వార్షికోత్సవ వేడుకలను నిర్వహించడం జరిగిందని వెల్లడించారు. కాగా విద్యార్థులు మంచిగా చదివి ఉత్తమ మార్కులు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని స్పష్టం చేశారు. వచ్చే సంవత్సరం విద్యార్థులకు ఇంకా మెరుగైన విద్యను అందించేందుకు కృషి చేస్తామని స్పష్టికరించారు. అదేవిధంగా వచ్చే సంవత్సరం విద్యార్థుల కోసం అనేక రకరకాలైన సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేస్తాము అని అన్నారు. అనంతరం జాతీయ గీతంతో కార్యక్రమానికి ముగింపు పలికారు.

**తల్లిదండ్రుల కోసం చిన్న కార్యక్రమాలు:**

వార్షికోత్సవానికి పురస్కరించుకొని విద్యార్థుల యొక్క తల్లిదండ్రులకు ఆశ్చర్యం కలిగించే విధంగా ఆటల పోటీలు నిర్వహించి అందర్నీ ఆకట్టుకున్నారు. దీంట్లో భాగంగా ఆటల పోటీల్లో గెలిచిన విద్యార్థుల తల్లిదండ్రులకు పాఠశాల కరస్పాండెంట్ నర్సింలు చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రవి, నర్సింలు, హెడ్మాస్టర్ గోపాల్, ఉపాధ్యాయులు అశోక్, శైభు, ప్రియాంక, నిర్మల, విఘ్నేశ్వరి, మంజుల, జయశ్రీ, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.




# సంస్థాన్ నారాయణపురం మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి**



**నారాయణపురం, మార్చి24(ప్రజాక్షేత్రం):** సంస్థాన్ నారాయణపురం మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో భూగర్భ జలాలు అడుగంటిపోవడంతో బోర్లలో నీళ్లు లేక వరి పొలాలు అన్ని ఎండిపోయినాయి కాబట్టి ఈరోజు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి మండలంలోని పలు రైతుల వరి చేన్లను పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంస్థాన్ నారాయణపురం మండలానికి ఎటువంటి సాగునీరు ప్రాజెక్టు లేదు కావున మండల వ్యాప్తంగా ఉన్న రైతులందరూ అనాదిగా భూగర్భ జలాల మీద ఆధారపడి వ్యవసాయం చేస్తూ వస్తున్నారు.కానీ వర్షాలు లేక భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో పొట్టకొచ్చిన వరి చేన్లు ఎండిపోవడంతో ఆరుగాలం కష్టపడి అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి వరి రైతులందరూ తీవ్ర నష్టాలకు గురవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఈ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి,సంస్థాన్ నారాయణపురం మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని,ఎండిపోయిన వరి పంటకు ప్రతి ఎకరానికి 30 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు ఎదురై రైతులు నష్టాలపాలు కాకుండా సంస్థాన్ నారాయణపురం మండలానికి సాగునీటి ప్రాజెక్టులు తీసుకురావాల్సిన బాధ్యత ఈ జిల్లా మంత్రులైన కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు,ఉత్తంకుమార్ రెడ్డి మీద ఉన్నదని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ ప్రభుత్వము పట్టించుకొని వరి పంటలు ఎండిపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించకపోతే మండలంలోని రైతుల పక్షాన భారతీయ జనతా పార్టీ ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల శాఖ అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్,ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి జక్కలి రాజు యాదవ్,కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర నరసింహ గౌడ్,జిల్లా నాయకులు వంగరి రఘు,ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు సుర్వి వెంకటేష్ గౌడ్ సంస్థాన్ నారాయణపురం గ్రామానికి చెందిన రైతులు గవ్వల ఆంజనేయులు బద్దం బాలరాజ్ గౌడ్,కొమిశెట్టి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన చేసిన ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి



**మునుగోడు,మార్చి 24(ప్రజాక్షేత్రం):** మునుగోడు మండలంలో శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో వచ్చిన కళ్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మండలంలో 86 మంది లబ్ధిదారులకు ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాసరెడ్డి అందజేయడం జరిగింది.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతూ పేద ప్రజలకు అండగా ఉంటూ ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తూ ఈ నెల 30 వ తారీకు నుండి రాష్ట్రం లో ఉన్న ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకు రాబోతున్న పేదలందరికీ ప్రతి రేషన్ కార్డుదారునికి సన్న బియ్యం పంపిణీ ఇచ్చే కార్యక్రమాన్ని ప్రారంభిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో నరేందర్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు,చండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్వాయి చెన్న రెడ్డి, మాజీ ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్,మాజీ సర్పంచులు జాల వెంకన్న యాదవ్,మిరియాల వెంకన్న మాధగోని రాజేష్ గౌడ్, పాల్వాయి జితేందర్ రెడ్డి , తాటికొండ సైదులు,గోపగోని పాపయ్య,నడింపల్లి యాదగిరి,ఆరేళ్ల సైదులు, సాగర్ల లింగస్వామి పందుల భాస్కర్,జిట్టగోని యాదయ్య, నకరికంటి యాదయ్య,జక్కల శీను,దోటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఎండి రహీం షరీఫ్ ఆద్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

**సంస్థాన్ నారాయణపురం, మార్చి 24(ప్రజాక్షేత్రం):** యాదాద్రి భువనగిరి జిల్లా,సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఇఫ్తార్ విందు వేడుకలు ముస్లిం మైనార్టీ మునుగోడు నియోజకవర్గ నాయకులు ఎండి రహీం షరీఫ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి విచ్చేసి గ్రామ ప్రజలు పాల్గొని ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసాన ఈ వేడుకలను కుల మతాలకు అతీతంగా ఇఫ్తార్ వేడుకలను నిర్వహించడం చాలా సంతోషం అన్నారు. ఇఫ్తార్ విందులో పాల్గొన్న ముస్లిం సోదరులకు అభినందన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మందుగుల బాలకృష్ణ,రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాదగోని జంగయ్య గౌడ్, మాజీ సర్పంచ్ కోన్ రెడ్డి నరసింహ ఏ.ఎస్ఐ శ్రీనివాస్,కయుమ్,ఫయాజ్, కత్తుల లక్ష్మయ్య,రెడ్యా నాయక్,ఉప్పల ఆంజనేయులు,కైసర్,రాచకొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ వేణు గౌడ్.



**రాజేంద్రనగర్,మార్చి 24 (ప్రజాక్షేత్రం):** రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని మణికొండ మున్సిపాలిటీలో సోమవారం నాడు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో అర్హులైనటువంటి శివాజీ నగర్ కు చెందిన బొక్క సునీత గోవర్ధన్ కు 32వేల చెక్కును నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ వేణు గౌడ్, గుడిమల్కాపూర్ చైర్మన్ తలారి మల్లేష్ అందజేశారు. ఈ సందర్భంగా వేణు గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాల పేదలకు మేలు చేకూరుస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతో లబ్ధికారంగా మారాయని అన్నారు.రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం మరిన్ని సంక్షేమ పథకాలను ప్రజల ముందుకు తీసుకువస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణారెడ్డి,నరేష్, జయరాజ్,శ్రీరాములు, గంగాధర్,శ్రావణ్, మహదేవ్, అప్పు శివగంగ తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ రైల్వే నూతన డిఆర్ఎం లలిత్ బొహ్ర తో బిజెపి మాజీ ఎంపీ జీవీఎల్ భేటీ

- **నూతన రైల్వే జోన్ నిర్మాణం పై వాకబు**
- **గయ కు విశాఖ నుండి రెగ్యులర్ ట్రెయిన్ నడపాలని ప్రతిపాదన**

**విశాఖపట్నం,మార్చి 24(ప్రజాక్షేత్రం):** బిజెపి మాజీ రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు ఇటీవల కొత్తగా బాధ్యతలు స్వీకరించిన విశాఖ డిఆర్ఎం లలిత్ బోహ్రా ను కలిసి అభినందించారు.ఈ సందర్భంగా కొత్తగా నిర్మాణం ఔతున్న విశాఖ రైల్వే జోన్ భవన నిర్మాణ తీరు పై వాకబు చేసారు.ఈ సందర్భంగా జీవీఎల్ ఆధ్వర్యంలో రాజస్థాన్,బీహార్ మరియు హర్యానాలకు చెందిన వివిధ రాష్ట్రాల ప్రతినిధులు కలిసి రైల్వేకి సంబంధించిన అనేక సమస్యలను డిఆర్ఎం కి తెలియచేయడం జరిగింది. ఈ సందర్భంగా తాను గతంలో విశాఖ నుండి కాశీకి ప్రత్యేక రైలును ఏర్పాటు చేయించిన విషయాన్ని గుర్తు చేస్తూ ప్రస్తుతం విశాఖ నుండి గయా రైలును రెగ్యులర్ చేయాలని,తద్వారా గయలో పితృదేవతలకు పిండ ప్రదానాలు చేయుటకు అధిక సంఖ్యలో వెళ్లే తెలుగు రాష్ట్రాల ప్రజలకు, మరియు విశాఖ నుండి వారి స్వస్థలాలకు వెళ్లే ఇతర రాష్ట్రాల ప్రజలకు ఇది అత్యంత ఉపయుక్తంగా ఉంటుందని జీవీఎల్ డిఆర్ఎం కు తెలియజేశారు. వీటితోపాటుగా విశాఖపట్నం నుంచి జోధ్పూర్ కు ప్రయాణించే రైలు ప్రతిరోజు ప్రయాణించే విధంగా ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. అంతేగాక ప్రస్తుతం నిజాముద్దీన్ వరకు మాత్రమే ప్రయాణిస్తున్న సమతా ఎక్స్ప్రెస్ ను హర్యానాలోని హిస్సార్ వరకు పొడిగించాలని కోరడం జరిగింది.. ఈ సమావేశంలో జీవీఎల్ తో పాటు బిజెపి జిల్లా అధ్యక్షులు పరుశు రామరాజు,గాజువాక కన్వీనర్ కెఎన్ఆర్ మరియు హర్యానా,బీహార్,రాజస్థాన్ కు చెందిన వివిధ రాష్ట్రాల



# మంబాపూర్ పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన సబ్ కలెక్టర్.

- **విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలి.**
- **ఎవరైనా మాల్ ప్రాక్టీస్ పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటాం.**
- **తాండూర్ సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్.**
- **మూడో రోజు ప్రశాంతంగా పది పరీక్షలు.**



**పెద్దేముల్ మార్చి 24(ప్రజాక్షేత్రం):** పెద్దేముల్ మండల పరిధిలోని మంబాపూర్ జడ్పిహెచ్ఎస్ పరీక్ష కేంద్రాన్ని తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ సోమవారం సందర్శించారు. ఈ క్రమంలో పరీక్ష కేంద్రం పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించి, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్ష కేంద్రంలో కావాల్సిన మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని పరీక్ష నిర్వాహకులకు సూచించారు. పరీక్ష కేంద్రం చుట్టుప్రక్కల ఎలాంటి పవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసులకు సూచించారు. ఇదిలా ఉంటే మండల వ్యాప్తంగా మూడు కేంద్రాలలో జరిగిన పరీక్షల్లో మండల వ్యాప్తంగా మొత్తం 7 మంది విద్యార్థులు పరీక్షకు గైర్హాజరు అయినట్లు డిపార్ట్మెంట్ అధికారి నర్సింగ్ రావు వెల్లడించారు.

# బాలాభాను అర్చక మరియు పురోహిత సంఘం ఉగాది సంబరాలు

**ముఖ్య అతిధులు,విశేష అతిధులుకు ఘనమైన సన్మాన సత్కారం**



**ఎంవిపి కాలనీ,మార్చి 24 (ప్రజాక్షేత్రం):** ప్రముఖ పంచాంగ కర్త శ్రీకాకుళం జిల్లా సరుబుజ్జిలి మండలం కొండవలస గ్రామానికి చెందిన మావుదూరు సుబ్రమణ్య శాస్త్రిని సత్కరించారు.శివాజీ పార్క్ లో బాలభాను అర్చక మరియు పురోహిత సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పంచాంగ కర్తను ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథి ప్రముఖ సంఘ సేవకులు కంచర్ల అచ్యుతరావు మాట్లాడుతూ అర్చకుల పురోహితుల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానన్నారు కార్యవర్గ సభ్యులు కోరినట్టు తన వంతుగా భవన నిర్మాణానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు అంతకుముందు పంచాంగ కర్త మావుదూరు సుబ్రమణ్య శాస్త్రి మాట్లాడుతూ సూర్యసంచారం ఆధారంగా పంచాంగాన్ని రచించినట్లు వెల్లడించారు ఈ క్రమంలో ప్రముఖుల సలహాలు సూచనలు తీసుకున్నానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పంతులు వెంకట రమణ గౌరవ అధ్యక్షులు,గౌరవ సలహాదారులు,బాలభాను అర్చక,పురోహిత సంఘం అధ్యక్ష కార్యదర్శులు జోష్యుల కామేశ్వర శర్మ,మావుదూరు కిషోర్ కుమార్ శర్మ కార్యవర్గ సభ్యులు మరియు అధిక సంఖ్యలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# కట్ట మైసమ్మ గుడి నిర్మాణం అంశంపై గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేసిన సి ఎన్ రెడ్డి



**వలిగొండ,మార్చి 24(ప్రజాక్షేత్రం):** యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ మండల పరిధిలోని కట్ట మైసమ్మ బొడ్రాయి పండుగ ల గురించి ముఖ్యనేతలతో సీ ఎన్ రెడ్డి సోమవారం గ్రామం ఆరూరు గ్రామస్తుల పెద్దలతో సమావేశం ఏర్పాటు చేసి గుడి నిర్మాణం గురించి చర్చించారు.ఈ కార్యక్రమంలో బండారు నరసింహారెడ్డి, జినుకల దానయ్య,జెక్కిడి శ్రీనివాస్ రెడ్డి,ఆవుల స్వామి, పోలెపాక యాదయ్య,గుడి నిర్మాణ మేస్త్రి కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# భూనాది కాలువ పనులు వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేసిన సిపిఎం నాయకులు

**వలిగొండ,మార్చి 24(ప్రజాక్షేత్రం):** యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ మండలంలో భునాది కాల్వపనులు వెంటనే ప్రారంభించి పూర్తిచేసి కాలేశ్వరం కాలువ ద్వారా గోదావరి జలాల పునాదిగాని కాలువలోకి వచ్చే ఖరీఫ్ సీజన్ నాటికి రైతులకు సాగునీరు అందించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి బాలరాజు జిల్లా కమిటీ సభ్యులు మధ్యల రాజయ్య మండల కార్యదర్శి సిబ్బంది స్వామి డిమాండ్ చేశారు.ఎండిపోయిన 1000 ఎకరాలకు పంట పొలాలకు చెందిన రైతులకు ఎకరానికి 30 వేల రూపాయలు పరిహారాన్ని అందించాలన్నారు.తుర్కపల్లి గ్రామంలో బైక్ యాత్ర ప్రారంభించి మొగిలిపాక, కేర్చుపెల్లి,పులిగిల్ల,సుంకి శాల ఎండిపోయిన పంట పొలాలను పరిశీలిస్తూ తాసిల్దార్ కార్యాలయం వరకు చేరుకొని అనంతరం తైసిల్దార్ కార్యాలయం ముట్టడిని నిర్వహించారు.అనంతరం తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. వలిగొండ చెరువును మినీ రిజర్వాయర్ గా మార్చి గోదావరి జలాలతో నింపి మోత్కూరు మండలం పాలడుగు వరకు గోదావరి జలాలను అందించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు మెరుగు వెంకటేశం,కందడి సత్తిరెడ్డి,వాకిటి వెంకటరెడ్డి, రైతు సంఘం మండల అధ్యక్షులు మొగిలిపాక గోపాల్,వలిగొండ పట్టణ కార్యదర్శి గర్దాసునరసింహ తదితరులు పాల్గొన్నారు.



# ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కాగడాల ప్రదర్శన ర్యాలీ

**వలిగొండ,మార్చి 24(ప్రజాక్షేత్రం):** అడ్డగూడూర్ మానాయకుంట గ్రామంలో మెయిన్ రోడ్ నుండి సిపిఐ జెండా దిమ్మె వరకు కాగడాలతో పరిరక్షణ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్ మాట్లాడుతూ చిన్న వయసులోనే దేశభక్తి నింపుకొని విప్లవ మార్గంలో పయనించి సోషలిస్టు పార్టీని స్థాపించి రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన నూనూగు మీసాల యువకుడు భగత్ సింగ్ అని వారి మార్గంలో యువత పయనించాలని, భగత్ సింగ్ కు భారత రత్న ప్రకటించాలని అన్నారు.భగత్ సింగ్ జయంతి వర్ధింతులను కేంద్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి యువజన యువకులు చిప్పలపల్లి వంశీ కుమార్,చెరుకు శివరాజ్, శ్రీనివాస్, మహేష్,సాయి,వేణు తదితరులు పాల్గొన్నారు.



# చింతల్ తండా లో కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన మాజీ ఎంపీపీ శ్వేతారవీందర్ రెడ్డి



**నాంపల్లి,మార్చి 24(ప్రజాక్షేత్రం):** నాంపల్లి మండల పరిధిలోనిజాన్ తండా గ్రామంలోని రామావత్ వినోద్ అనారోగ్యంతో చనిపోగ ఆ తండ ఎస్ టీ సేల్ మండల్ అధ్యక్షులు సాపవట్ సర్దార్ నాయక్ తాజా మాజీ ఎంపీపీ సభ్యులు ఏడు దొడ్ల శ్వేతారవీందర్ రెడ్డి కు సమాచారమ్ ఇవ్వగా అయన స్పందించి రూ.5వేల రూపాయలు పంపించగా వాటిని మృతు నీ కుటుంబ సభ్యులకు అందచేసారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్,బాషా, కొట్యశ్రీను,రాజు,గణేష్, యాదగిరి,చందర్,తరుణ్, మల్లేష్,చందు తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవం, దశదిన కర్మ కార్యక్రమాలలో పాల్గొన్న ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య,

**ఖమ్మం,మార్చి 24 (ప్రజాక్షేత్రం):**కామేపల్లి మండలపరిధిలోని పండితాపురం గ్రామంలో పశువుల సంత ఎదురుగా శ్రీ విజయదుర్గా ఫిల్లింగ్ స్టేషన్ వారి నూతన పెట్రోల్ బంక్ ను ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య,డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ప్రారంభించారు.పెట్రోల్ బంక్ నిర్వాహకులు ధరావత్ బాలు, ధరావత్ హరిత కు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కొండాయిగూడెం పిఎసిఎస్ చైర్మన్ ధనియాకుల హనుమంతరావు తండ్రిగారైన ధనియాకుల వీరయ్య దశదిన కర్మ కార్యక్రమాల్లో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ పతే మహమ్మద్,బానోత్ నరసింహ నాయక్,బానోత్ కస్తూరిబాయి మేకపోతుల మహేష్ శీలం పుల్లయ్య,సామినేని మోహన్ రావు బాదావత్ నాగరాజు బత్తుల వీరబాబు,చల్ల మల్లయ్య బండి ఉపేందర్ మొగిలి శ్రీను చిట్టిబాబు, పాటిబండ ప్రసాదు చింటూ దండగల దేవేంద్ర,కొమ్మి నేని శ్రీను,కొమ్మినేని అప్పారావు, దొడ్డ ఏసు తదితరులు పాల్గొన్నారు.



## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

**మునుగోడు,మార్చి 24(ప్రజాక్షేత్రం):**మునుగోడు పట్టణానికి చెందిన మాజీ ఎంపీటీసీ బొడ్డు శ్రావణి నాగరాజు అమ్మగారు బొడ్డు పార్వతమ్మ అనారోగ్యంతో మృతి చెందారు.ఈ సందర్భంగా మునుగోడు మండల కాంగ్రెస్ నాయకులు పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేమిరెడ్డి సురేందర్ రెడ్డి,మాజీ చండూరు మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి వెంకన్న, ఎమ్మార్పీఎస్ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు పందుల మల్లేష్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు పందుల పర్వతాలు,సునీల్ సులేమాన్, మాధగోని నరేందర్,పోలే రాజు తదితరులు పాల్గొన్నారు.



## మృతురాలి కుటుంబానికి ఆర్ధిక సహాయం చేసిన ఏ వీ రెడ్డి

**నాంపల్లి,మార్చి 24(ప్రజాక్షేత్రం):**నాంపల్లి మండల పరిధిలోని పసునూర్ గ్రామంలోని పంబాల యాదయ్య భార్య పంబాల శంకరమ్మ అనారోగ్యంతో పదిరోజుల క్రితం చనిపోగ విషయం తెలుసుకున్న తాజా మాజీ జడ్పీటీసీ సభ్యులు ఎలుగోటి వెంకటేశ్వర్ రెడ్డి గారు వారి కుటుంబాన్ని కలిసి పరామర్శించి 20,000రూపాయలు ఆర్థిక సహాయం చేసారు.వారి కుటుంబానికి ధైర్యం చెప్పి మరియు వారి పిల్లల చదువుల విషయంలో ఇంకా వారికి ఏ ఇబ్బంది వచ్చినా అండగ ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సిగిల్వింఢో చైర్మన్ నక్క చంద్రశేఖర్,మాజీ సర్పంచ్ సల్వాది రాములు,మాజీ కో ఆప్షన్ సభ్యులు షేక్ అబ్బాస్, సీనియర్ నాయకులు దండిగ సాలయ్యా,షేక్ జానీ, చిత్రియాల వెంకన్న,వీరమల్ల శేఖర్,రాజు,రామస్వామి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పోరుబాట

- డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలి
- సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజల

**చండూరు,మార్చి 24(ప్రజాక్షేత్రం):**నేర్మట గ్రామపంచాయతీ,బస్టాండ్ ముందు మురికి కాలువ సరిగ్గా లేకపోవడంతో మురికి కాల్వ యందు ఈగలు,దోమలు ఉండడంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారని, వెంటనే ప్రభుత్వం డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం చండూరు మండల పరిధిలోనినేర్మట గ్రామంలో సిపిఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని పలు సమస్యలపై సర్వే నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొంతకాలంగా గ్రామంలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ గ్రామాలలో పలు వార్డులలో గతంలో సిసి రోడ్లు వేసినారు గాని ఆ రోడ్లు వర్షం వస్తే గుంతల మయంగా మారుతుందని,మురికి కాల్వల నిర్మాణం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు.ఈ గ్రామానికి చుట్టుపక్కల ప్రాంతాలైన పుల్లెంల,గొల్లగూడెం, బంగారిగడ్డ,లెంకలపల్లి,శేరి గూడెం,ఈ గ్రామాలకు లింకు రోడ్లను బీటీ రోడ్లుగా మార్చాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి కోరారు. గ్రామాల్లో నీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా అధికారులు గ్రామాలలో ఇప్పటికప్పుడు సమాచారం తీసుకోని ప్రజల సమస్యలను పరిష్కరించాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులుఈరటి వెంకటయ్య,బల్లెం స్వామి, బల్లెం వెంకన్న,ఈరగట్ల నరసింహ,బొమ్మరగోని యాదయ్య,దాసరి రాములు, నారపాక నరసింహ,శంకర్, గ్రామ ప్రజలు బొమ్మరగోని నాగరాజు,సతీష్,బుర్కల నవీన్,బొడిగె నగేష్,బుర్కల సైదులు,రావుల రవి,పగిళ్ల స్వామి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# హెల్త్ కార్డుల జారీ కేంద్రాన్ని ప్రారంభించిన టియుడబ్ల్యూ జే (టీజేఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి

- ప్రతి జర్నలిస్టు కుటుంబం హెల్త్ కార్డులు పొందాలి
- ఖమ్మం ప్రెస్ క్లబ్ లో మూడు రోజులపాటు ప్రత్యేక క్యాంపు




**ఖమ్మం,మార్చి 24 (ప్రజాక్షేత్రం):**ప్రతి జర్నలిస్టు కుటుంబం తప్పకుండా హెల్త్ కార్డులు తీసుకోవాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టి.జె.ఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి కోరారు.ఖమ్మం ప్రెస్ క్లబ్ లో మూడు రోజులపాటు కొనసాగనున్న జర్నలిస్టుల హెల్త్ కార్డు జారీ ప్రక్రియ క్యాంప్ కేంద్రాన్ని ఆయన సోమవారం ప్రారంభించారు.ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి మాట్లాడుతూ కంటికి నిద్ర లేకుండా రాత్రింబవళ్లు విధి నిర్వహణలో ఉంటూ, ఉరుకుల పరుకుల జీవితంలో ఉంటున్న జర్నలిస్టులు తప్పకుండా హెల్త్ కార్డు కలిగి ఉండాలని సూచించారు. ఎవరో వస్తారు,మరెవరో ఆదుకుంటారో ఆదుకుంటారని వారికోసం ఎదురు చూస్తే ప్రయోజనం ఉండదని, మనకున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని, ఐదు లక్షలు విలువైన వైద్యాన్ని ఉచితంగా ఈ కార్డు ద్వారా పొందవచ్చని, జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులు తప్పకుండా హెల్త్ కార్డులు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.మూడు రోజులపాటు ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో జర్నలిస్టుల కోసం హెల్త్ కార్డుల జారీ ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు.సెంటర్ వద్ద ఆధార్ కార్డు నెంబర్, దానికి అనుసంధానం అయి ఉన్న ఫోన్ నెంబర్ ఓటిపి చెప్పి వెంటనే హెల్త్ కార్డులు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.జర్నలిస్టుల సంక్షేమం వారి శ్రేయసే ముఖ్యమని అటువంటి కార్యక్రమాలను తమ టీజెఎఫ్ యూనియన్ నిరంతరం ముందు ఉండి పనిచేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీజెఎఫ్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు టిఎస్ చక్రవర్తి, ప్రెస్ క్లబ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి గుద్దేటి రమేష్ బాబు,కొరకొప్పల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, యూనియన్ నాయకులు అంతోటి శ్రీనివాస్,కె.గోవింద్, ఉల్లోజి రమేష్,రోషి రెడ్డి,ఎస్ డి న్యూస్ యాదగిరి,పిసి డబ్ల్యు నరేష్,జీకే న్యూస్ నరేష్,కంప్యూటర్ టెక్నికల్ ఇంచార్జ్ వెంకట్,అశ్విని తదితరులు పాల్గొన్నారు.

## మధిర పాలిటెక్నిక్ కు ల్యాబ్ పరికరాలను అందజేసిన యస్.బి.ఐ.టి. అటానమస్ యాజమాన్యం



**ఖమ్మం,మార్చి 24 (ప్రజాక్షేత్రం):**సోమవారం మధిర ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ॥ కె. సాంబశివరావు మాట్లాడుతూ మెకానికల్ విభాగానికి చెందిన సుమారు 10 లక్షల విలువైన ల్యాబ్ సామాగ్రితో పాటు మిషనరీని యస్.బి.ఐ.టి. అటానమస్ యాజమాన్యం మా కళాశాల విద్యార్థులకు అందజేశారని,దీనికి మా విద్యార్థులు మరియు సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారని ఆయన అన్నారు.ఈ సందర్భంగా మధిర ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ మరియు కళాశాల సిబ్బంది యస్.బి.ఐ.టి. అటానమస్ కళాశాలకు విచ్చేసి కళాశాల ఛైర్మన్ కృష్ణకు మెమెంటోతో పాటు ప్రశంశా పత్రంతో సత్కరించి ధన్యవాధాలు తెలిపారు.సాంకేతిక శాఖ కమీషనర్ మరియు స్టేట్ టెక్నికల్ బోర్డ్ అనుమతితో ఈ మిషనరీ తమ కళాశాలకు తరలించారని ఆయన తెలిపారు.యస్.బి.ఐ.టి. అటానమస్ కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ మట్లాడుతూ మెకానికల్ డిపార్ట్మెంట్ను ఉపసంహరించుకున్నందున ఎంతో విలువైన ల్యాబ్ పరికరములు మరియు విషనరీ నిరుపయోగంగా ఉన్నాయని వాటిని ఇతర విద్యార్థులకు.ఉపయోగకరంగా ఉండటానికి మధిర ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు అందజేశామని తెలిపారు.కళాశాల ప్రిన్సిపల్ డా॥ జి. రాజ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల శ్రేయస్సుకు దోహదపడే మిషనరీని పాలిటెక్నిక్ కళాశాలకు అందజేయడం హర్షనీయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్,గంధం శ్రీనివాసరావు,డా॥ ఎ.వి.వి. శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా టైక్వాండో పోటీల లో మెడల్స్ సాధించిన విద్యార్థులు


**పోటీలకు ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ కోడి శ్రీనివాసులు**

**చండూరు,మార్చి 24(ప్రజక్షేత్రం):**చండూరులో ఉమ్మడి నల్గొండ జిల్లా టైక్వాండో పోటీలు నిర్వహించడం జరిగింది. దీనిలో విద్యార్థినీ విద్యార్థులు మెడల్స్ సాధించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోడి శ్రీనివాసులు గాంధీజీ విద్యాసంస్థల కరస్పాండెంట్ ట్రస్మ జిల్లా అధ్యక్షుడు ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులని ప్రోత్సహించడం జరిగింది.ఆయన మాట్లాడుతూ టైక్వాండో నేర్చుకోవడం వల్ల శారీరకంగా మానసికంగా ఎంతో ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ప్రతి ఒక్కరు టైక్వాండో నేర్చుకోవాలని సూచించారు.అలాగే విద్యార్థులు జాతీయస్థాయిలో కూడా మంచి మెడల్స్ సాధించి మన చండూరు కి మంచి పేరు తేవాలని కోరారు.చండూరు డివిజన్ తైక్వాండో అధ్యక్షులు నాగిళ్ల నరసింహ క్రీడాకారులని అభినందించారు.ఈ కార్యక్రమంలో నాగిళ్ల రమేష్ నల్గొండ జిల్లా అధ్యక్షులు, చింత అనిల్ సెక్రటరీ, అంబేద్కర్,శ్రీకాంత్,సైదులు, రవి తదితరులు పాల్గొన్నారు.





## చింతలపూడి నగర పంచాయతీలో చెరువులను సర్వే చేసి అక్రమ నిర్మాణాలను తొలగించాలని డిమాండ్ చేసిన సిపిఐ నాయకులు

**ఏలూరు జిల్లా,మార్చి 24 (ప్రజాక్షేత్రం):**చింతలపూడి నగర పంచాయతీలో ఉన్న చెరువులను సర్వే చేసి చెరువు ముందు చెరువు వెనక ఉన్న ఆక్రమణలను తొలగించాలని సిపిఐ చింతలపూడి పట్టణ కమిటీ డిమాండ్ చేసింది. చింతలపూడి నగర పంచాయతీలో మొత్తం 21 చెరువులు ఉన్నాయని దీనిలో ఆర్ఎస్ నెంబర్ 798/2 విస్తీర్ణం 2.09 రావికోయకుంట 1513 విస్తీర్ణం 9 ఎకరాల 58 సెంట్లు మాదిగకుంట 1120 /2 నాచుకుంట ఇవి పూర్తిగా కనుమరుగయ్యి వివిధ పేర్లతో ఆన్లైన్ అడంగల్ లో నమోదయి ఉన్నాయని. చింతలపూడి పెద్ద చెరువు బోయగూడెం చెరువు వేగి లింగేశ్వర స్వామి చెరువు మొహిద్దిన్ కుంట ఈ చెరువుల ముందు భాగం వెనుక భాగం ఆక్రయించబడి బిల్డింగులు కట్టబడ్డాయి ఇంకా భవన నిర్మాణాలు జరుగుతున్నాయని మిగిలిన చెరువులు సైతం ఆక్రమించబడి సాగుభూములుగా మారుతున్నాయని వీటిని సర్వే చేయాలని ఆక్రమణలు తొలగించాలని.18.3.2025 తేదీన సిపిఐ పట్టణ కమిటీ చింతలపూడి మున్సిపల్ కమిషనర్ గారికి కలిసి వినతి పత్రం ఇచ్చామని.కమిషనర్ సర్వేర్ల కొరత ఉన్నారని రెవెన్యూ డిపార్ట్మెంట్ వారిని అడిగామని కొంత సమయం కావాలన్నారని దీనిపై ఈరోజు జిల్లా జాయింట్ కలెక్టర్ ని కలిసి చింతలపూడి నగర పంచాయతీలో ఉన్న చెరువులను సర్వే చేయాలని చెరువుల ఆక్రమణలు తొలగించాలని చింతలపూడి నగర పంచాయతీకి సర్వేర్ను కేటాయించాలని కోరినట్లు సిపిఐ చింతలపూడి మండల సహాయ కార్యదర్శి తొర్లపాటి బాబు తెలిపారు.ఈ వినతి పత్రాన్ని అడిషనల్ డైరెక్టర్ సర్వే డిపార్ట్మెంట్ అన్సార్ కి సమర్పించడం జరిగింది.ఈ వినతిపత్రం ఇచ్చిన వారిలో సిపిఐ చింతలపూడి పట్టణ నాయకులు తాడిగడప మాణిక్యాలరావు ఉన్నారు.




## కొత్తపల్లి గ్రామంలో కొత్త మోటర్ ను ఏర్పాటుచేసిన సర్పంచ్ గుర్రాల కృష్ణకుమారి సత్యానారాయణ.

**ఏలూరు జిల్లా,మార్చి 24 (ప్రజాక్షేత్రం):**లింగపాలెం మండల పరిధిలోని కొత్తపల్లి పంచాయతీ లో ఉన్న డ్రింకింగ్ వాటర్ మోటర్ పూర్తిగా పాడైపోయి ఉండగా గ్రామస్తులు మంచినీళ్లకు ఇబ్బంది పడుతున్నారని కొత్త మోటర్ ను సర్పంచ్ గుర్రాల కృష్ణకుమారి సత్యనారాయణ ఏర్పాటు ఈ సందర్భంగా గ్రామ ప్రజలు వారికి కృతజ్ఞతలు తెలిపారు.



## ఏప్రిల్ 13 న తెలంగాణ జర్నలిస్టుల సమ్మేళనం

- తెలంగాణ నలుమూలల నుంచి తరలి రండి
- పోస్టర్ ఆవిష్కరణ

**హైదరాబాద్ మార్చి 24(ప్రజాక్షేత్రం):**తెలంగాణ జర్నలిస్టుల సమ్మేళనం హైదరాబాద్ లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏప్రిల్ 13 న ఉదయం 10 గం. ల నుంచి నిర్వహించడం జరుగుతుంది. దీనికి సంబంధించిన పోస్టర్ ను టి యు జేఏసీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి, స్టేట్ జెనరల్ సెక్రటరీ తుమ్మల ప్రఫుల్ రాం రెడ్డి, కోశాధికారి చర్చల చంద్రన్న ప్రసాద్, ప్రధాన కార్యదర్శి బత్తుల సోమయ్య, మహిళా ఉద్యమకారుల వేదిక కోతి మాధవి, విద్యార్థి ఉద్యమకారుల వేదిక అధ్యక్షులు కంచర్ల భద్రి, డిజిటల్ మీడియా జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కే రాజేంద్ర ప్రసాద్, ఉద్యమ కళాకారుల వేదిక అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డోలక్ యాదగిరి, వేముల యాదగిరి, మార్వాడి సుదర్శన్, బోగే పద్మ పి ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆనంద్ లు సమ్మేళనం పోస్టర్ ఆవిష్కరించారు. తెలంగాణ జర్నలిస్ట్ ఫ్రంట్ అధ్యక్షులు మోహన్ బైరాగి ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ మద్దతుతో డిజిటల్ మీడియా జర్నలిస్ట్ యూనియన్, తెలంగాణ సోషల్ మీడియా ఫోరమ్, తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ అసోసియేషన్, తెలంగాణ కేబుల్ ఛానల్ రిపోర్టర్స్ అసోసియేషన్, డెమోక్రటిక్ జర్నలిస్ట్ యూనియన్(3/2023) తదితర సంఘాల భాగస్వామ్యం తో జర్నలిస్ట్ సమ్మేళనం కార్యక్రమం ను నిర్వహించడం జరుగుతుందని. ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్, ఫోటో, వీడియో, డెస్క్ జర్నలిస్ట్ లు పాల్గొని ఈ సమ్మేళనం విజయవంతం చేయాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.




## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**సంస్థాన్ నారాయణపురం, మార్చి 24(ప్రజాక్షేత్రం):**సంస్థాన్ నారాయణపురం గ్రామానికి చెందిన చింతకింది రాములు ఇటీవలె మరణించగా వారి దశదినకర్మ కార్యక్రమం సందర్భంగా మృతుని కుటుంబానికి 5000/ రూపాయల ఆర్థిక సహాయాన్ని స్ఫూర్తి విద్యాసంస్థల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా మృతుని కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు తెలంగాణ బిక్షం,జక్కిడి యాదిరెడ్డి,ఉప్పల శ్రీను,చిలువేరు శంకర్,చింతకింది ఉషా,శికిలమెట్ల ప్రభాకర్, బొమ్మగొని రమేష్,ఏరోళ్ళ లింగస్వామి,పేరా రమేష్, ఏరోళ్ళ రాములు తదితరులు పాల్గొన్నారు.



# మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో సిసి రోడ్ల నిర్మాణం

**సంస్థాన్ నారాయణపురం, మార్చి24(ప్రజాక్షేత్రం):**

సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలో ని వెంకమ్ బావి తండా లో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహాయంతో ఎన్ఆర్జిఎస్ నిధుల ద్వారా సిసి రోడ్ల నిర్మాణం చేయడం జరుగుతుంది.ఈ యొక్క సిసి రోడ్ల నిర్మాణం పనులకు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి,నారాయణపురం మండలం మాజీ ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ముద్దంగుల నర్సింహ్మా,కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఉప్పల లింగస్వామి,ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీను నాయక్,నారాయణపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జక్కిడి చంద్రారెడ్డి,జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ నెంబర్ పానుగోతు బాలు నాయక్,వెంకం బావి గ్రామ శాఖ అధ్యక్షులు పానుగోతు కృష్ణ నాయక్,నారాయణపురం ఎస్సీ ఎస్టీ మండల అధ్యక్షులు రమేష్ నాయక్,చిలువేరు శంకర్,రిపోర్టర్ సింగం కృష్ణ,వడ్త్య శంకర్,మాజీ సర్పంచ్ శుక్రు నాయక్,పనుగోతు సుదీప్,జాట్రోతు రాజు,జగ్రామ్,రమేష్,పార్టీ కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





# అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేసిన మాజీ సీఎం జగన్ మోహన్‌రెడ్డి



**విజయవాడ,మార్చి 24 (ప్రజాక్షేత్రం):**వైయస్సార్ జిల్లా లింగాల మండలంలో భారీ ఈదురు గాలులు,అకాల వర్షాలతో నష్టపోయన పంటలను మాజీ ముఖ్యమంత్రి,వైయస్సార్‌సీపీ అధ్యక్షుడు శ్రీ వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిశీలించారు. తాతిరెడ్డిపల్లె, కోమన్నూతలలో పర్యటించిన శ్రీ వైయస్ జగన్ అక్కడ కూలిన అరటితోటలు పరిశీలించారు.ఆ రైతులతో మాట్లాడి,వారికి జరిగిన నష్టాన్ని ఆరా తీశారు. లింగాల మండలంలో ఈదురు గాలులు ,అకాల వర్షాలతో దాదాపు 4 వేల ఎకరాల్లో పంటనష్టం జరిగినట్లు ప్రాథమిక అంచనా. రైతులను పరామర్శించిన అనంతరం మీడియాతో మాట్లాడిన శ్రీ వైయస్ జగన్. ఈ సందర్భంగా ఆయన ఏమన్నారంటే. మానవతా దృక్పథంతో వ్యవహరించండి.

చంద్రబాబునాయుడుగారు అధికారంలోకి రాగానే, పంటలకు సంబంధించి 2023-24 ప్రీమియమ్ కట్టకపోవడంతో ఖరీఫ్ రైతులు నష్టపోయారు.ఆ తర్వాత 2024-25కు సంబంధించిన ప్రీమియమ్ కూడా ఆయన కట్టలేదు.దీన్నే మేము గట్టిగా ప్రశ్నిస్తున్నాం.అసలు ఉచిత పంటల బీమా ఉందా? లేదా? దశల వారీగా ఎత్తేస్తామన్నారు.ఈ ప్రభుత్వం అదే పని చేస్తోందా? చంద్రబాబుగారి పుణ్యాన ఇప్పటికే అనేక పంటలకు తీవ్ర నష్టం జరిగింది. ధాన్యం రంగు మారింది. అన్ని రకాల పంటలు నష్టపోయాయి. మొక్కజొన్న, జొన్న పంటలకు కూడా భారీగా నష్టం వాటిల్లింది. వరసగా రెండేళ్ల ఖరీఫ్ సీజన్‌లో అదే జరిగింది. ప్రభుత్వం వెంటనే మానవతా దృక్పథంతో వ్యవహరించాలి. పంటలకు ఇన్సూరెన్స్ కట్టాలి. ఈ-క్రాప్ పక్కాగా నమోదు చేయాలి. ప్రతి రైతు పంటల వివరాలు ఈ-క్రాప్ కింద నమోదు చేసి, నష్టం జరిగితే వారికి ఇన్సూరెన్స్ వచ్చేలా చూడాలి. ఎవరూ ఇన్సూరెన్స్ కట్టలేదన్న పరిస్థితి ఉత్పన్నం కాకూడదు.

**పెట్టుబడి సాయం లేదు:**

రైతులకు పెట్టుబడి సాయం కూడా ఇవ్వడం లేదు. గతంలో మా ప్రభుత్వ హయాంలో రూ.13,500 ఇచ్చాం. చంద్రబాబుగారు తాము అధికారంలోకి వస్తే రూ.26,000 ఇస్తానన్నాడు. కానీ, ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. ఇంకా సున్నా వడ్డీ పంట రుణాలకు మంగళం పాడారు. రైతులకు సున్నా వడ్డీ మొత్తం చెల్లించలేదు.

**నిరుపయోగంగా కోల్డ్ స్టోరేజీ:**

పులివెందులలో అరటి సాగు ఎక్కువ. రాష్ట్రంలో నెంబర్ వన్. ఆ రైతులకు మేలు చేయడం కోసం ఇక్కడ రూ.25 కోట్లతో ఇంటిగ్రేటెడ్ కోల్డ్ స్టోరేజీ ఏర్పాటు చేశాం. ఎన్నికలకు ముందే దాన్ని ప్రారంభించాం. కానీ, ఈ ప్రభుత్వం దారుణంగా వ్యవహరించి, టెండర్ పిల్చి యూజర్ ఏజెన్సీకి అప్పగించడం లేదు. అంత కపటప్రేమ రైతులపై ఉంది. ఈ కోల్డ్ స్టోరేజీ సామర్థ్యం 500 మెట్రిక్ టన్నులు. దాన్ని టెండర్ ద్వారా యూజర్ ఏజెన్సీకి అప్పగిస్తే రైతులకు మేలు జరిగేది. కానీ, ఆ పని చేయకుండా ఈ కోల్డ్ స్టోరేజీని వాడుకోకుండా వదిలేశారు. ఇప్పుడు యూజర్ ఏజెన్సీ ఉండి ఉంటే, వారు పంట కొనుగోలు చేసేవారు. మరోవైపు రైతులు తమ పంటను ఇక్కడ దాచుకునే వీలుండేది.

**దారుణంగా పతనమైన పంటల ధర:**

రాష్ట్రంలో వర్షాలు, ఈదురుగాలులలో ఇప్పటికే పంటలకు తీవ్ర నష్టం జరగ్గా, మరోవైపు ధరలు కూడా దారుణంగా పడిపోయాయి. నెల క్రితం రూ.26వేల ధర ఉంటే, ఇప్పుడు రూ.9 వేలకు పడిపోయింది. అయినా కొనుగోళ్లు లేవు. ఇంకా కొన్ని చోట్ల రూ.6 వేలకు పడిపోయింది. ప్రభుత్వం ఎక్కడా రైతును పట్టించుకోవడం లేదు. మిర్చిదిఅదేపరిస్థితి.ధాన్యంకొనుగోలుదీఅదేపరిస్థితి. టన్ను ధాన్యంలో రైతులు టన్నుకు రూ.300 నుంచి రూ.400 వరకు నష్టపోతున్నారు. మిర్చి రూ.11,800 కు కొంటామన్నారు. ఒక్క కేజీ కూడా కొనలేదు. పెసరు, శనగలు, మినుములు, కందులు.. ఏ పంటకు గిట్టుబాటు ధర లేదు.

# ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తు దారులందరూ ఈనెల 31 వరకు 25 శాతం రాయితీని వినియోగించుకోగలరు

**మున్సిపల్ కమీషనర్ గోపు గంగాధర్**

**భీంగల్,మార్చి24(ప్రజాక్షేత్రం):**తెలంగాణ ప్రభుత్వం ఈనెల 31 వరకు ఎల్ఆర్ఎస్ రుసుముపై 25 శాతము రాయితీని ఇంకా 7 రోజులు ఉన్నందున ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కమిషనర్ గోపు గంగాధర్ కోరారు.మున్సిపాలిటీకి వచ్చిన దరఖాస్తులు మొత్తం 1160 అందులో ఫీజు చెల్లించిన వారు ఇప్పటివరకు 82 మంది దరఖాస్తుదారులు చెల్లించారు అని తెలిపారు.కావున ఈనెల 31 వరకు 25 శాతము రాయితీ ఉన్నందున దరఖాస్తుదారులు ఇట్టి అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.ఈరోజు ఎల్ఆర్ఎస్ రుసుము చెల్లించిన దరఖాస్తుదారులకు ప్రొసీడింగ్ కాపీలను కమిషనర్ అందించారు.




# మైలవరంలో లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అదనపు గదుల నిర్మాణానికి శంకుస్థాపన.

**విజయవాడ,మార్చి 24 (ప్రజాక్షేత్రం):**తల్లిదండ్రుల లక్ష్యాలకు,దాతలు ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులు చదువులో బాగా రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. మైలవరంలోని లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రూ.3.90 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న అదనపు గదుల నిర్మాణానికి ఆయన శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కృష్ణప్రసాదు కి ఎన్.సి.సి క్యాడెట్లు ఘనంగా స్వాగతం పలికారు.గౌరవ వందనం స్వీకరించారు. శాసనసభ్యులు కృష్ణప్రసాదు మాట్లాడుతూ డిగ్రీ కళాశాలలో దాతలు కల్పిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని విద్యార్థిని, విద్యార్థులకు సూచించారు. మైలవరంలో 1984లో బీసీ బాలికల వసతి గృహానికి అప్పట్లో తన తండ్రి,మాజీ హోం మంత్రివర్యులు వసంత నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారని మళ్ళీ ఇప్పుడు తాజాగా బాలికల వసతి గృహ నిర్మాణానికి రూ.3 కోట్లు మంజూరైనట్లు వెల్లడించారు. ఈ భవన నిర్మాణానికి కూడా త్వరలోనే తన శంకుస్థాపన చేస్తానని వెల్లడించారు.దీనికి నిధులు కేటాయించిన మంత్రి నారా లోకేష్ కి,మంత్రి బాల వీరాంజనేయ స్వామి కి, సీఎం చంద్రబాబు కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. మైలవరం ప్రాంతంలో ఉన్న బిడ్డలందరూ బాగా చదువుకోవాలనే దృఢమైన సంకల్పంతో లకిరెడ్డి హనిమిరెడ్డి,రూపాయి రూపాయి పోగు చేసి కష్టపడి సంపాదించి,ఇక్కడ విద్యాభివృద్ధికి ఖర్చు పెడుతున్నారని దాత లక్ష్యాన్ని నెరవేర్చాల్సిన బాధ్యత విద్యార్థిని,విద్యార్థులపై ఉందన్నారు. విలువైన సమయాన్ని సద్వినియోగం చేసుకుని ఎంచుకున్న లక్ష్యం కోసం, కష్టపడి చదువుకోవాలన్నారు. మీ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. కళాశాలలో విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న ప్రిన్సిపాల్ ఇళ్ల రవి గారిని అభినందించారు. ఆయన సేవలు ఇక్కడే కొనసాగించడానికి తన వంతు ప్రయత్నిస్తానన్నారు.అలానే కళాశాల మైదానంలో అడ్డుగా ఉన్న విద్యుత్తు లైన్ మార్పు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు,తదితరులు పాల్గొన్నారు.




# జేసీ పి.ధాత్రిరెడ్డి తో కలిసి పోలవరంలో సీఎం పర్యటన

**ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి**

**పోలవరం,మార్చి,24 (ప్రజాక్షేత్రం):**రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ఈనెల 27వ తేదీన పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనుల పరిశీలన చేసేందుకు విచ్చేయుచున్న దృష్ట్యా ముఖ్యమంత్రి పర్యటనా ఏర్పాట్లను జాయింట్ కలెక్టర్ పి . ధాత్రిరెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి సోమవారం ప్రాజెక్ట్ సైట్ లో పరిశీలించారు. అనంతరం ప్రాజెక్ట్ సైట్ సమావేశపు హాలులో జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ఈనెల 27వ తేదీ ఉదయం రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు పోలవరం ప్రాజెక్ట్ పనులను పరిశీలించేందుకు పోలవరం విచ్చేస్తారని,ముఖ్యమంత్రి పర్యటనకు అధికారులందరూ పటిష్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు.పోలవరం ప్రాజెక్ట్ పనులలో డయాఫ్రమ్ వాల్, అప్పర్ కాఫర్ డాం, లోయర్ కాఫర్ డాం, గ్యాప్ 1, గాప్ 2 ,వైబ్రో కంప్రెషన్, తదితర పనులను పరిశీలించే అవకాశం ఉందన్నారు. అనంతరం అధికారులతో సమీక్షిస్తారన్నారు. ముఖ్యమంత్రి పోలవరం ప్రాజెక్ట్ పనులను పరిశీలించే ప్రదేశాలలో పనుల ప్రగతి సూచించే విధంగా ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటుచేసి, వివరాలు సీఎం కి తెలియజేయాలన్నారు. ఆయా ప్రదేశాలలో ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు జిల్లా స్థాయి అధికారులను నోడల్ అధికారులుగా నియమించడం జరుగుతుందని కలెక్టర్ చెప్పారు.ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్టమైన బందోబస్త్ ఏర్పాట్లు చేయాలనీ పోలీస్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ముఖ్యమంత్రిని కలిసేందుకు వచ్చే శాసనసభ్యులు,ప్రముఖులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు.వేసవి తీవ్రత దృష్ట్యా ముఖ్యమంత్రివర్యులు పాల్గొనే ప్రదేశాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి, ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు, వడదెబ్బ నివారణకు సంబందించిన మందులు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. అంతకుముందు డయాఫ్రమ్ వాల్,అప్పర్ కాఫర్ డాం, లోయర్ కాఫర్ డాం ,గ్యాప్ 1, గాప్ 2 ,వైబ్రో కంప్రెషన్, తదితర పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి,ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి రాములు నాయక్,అదనపు ఎస్పీ నక్కా సూర్యచంద్రరావు,ఆర్డీఓ రమణ,పోలవరం ప్రాజెక్ట్ సూపెరింటెండెంటింగ్ ఇంజనీర్ రెడ్డి రామచంద్రరావు,డి.ఈ డి.శ్రీనివాస్, సిఐ బాల్ సురేష్ బాబు,ఎస్ఐ పవన్ కుమార్, పోలవరం ప్రాజెక్ట్ ఇంజనీరింగ్ అధికారులు,సిబ్బంది, ప్రభృతులు పాల్గొన్నారు.



# గుంతలతో అధ్వానంగా తయారైన రావులపల్లి వెళ్లే ప్రధాన రహదారి

- గ్రామీణ ప్రాంత రహదారుల నిర్మాణానికి దక్కని మోక్షం
- ఏళ్ల నుంచి కొనసాగుతున్న ఇదే దుస్థితి





**శంకర్ పల్లి, మార్చి 24(ప్రజాక్షేత్రం):**హైదరాబాద్ కు కూత వేటు దూరంలో రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మండల పరిధిలో రావుల పల్లి గ్రామంలో రోడ్లపరిస్థితి పూర్తిస్థాయి అధ్వాన్నంగా మారింది. ఏళ్ల తరబడి కొత్తరోడ్ల నిర్మాణాలు చేపట్టకపోతుండడం, అలాగే అధ్వానస్థితికి చేరుకున్న రోడ్లకు మరమతులు చేపట్టకపోవడం జనానికి శాపంగా మారుతోంది. వర్షాలకారణంగా చెడిపోతున్న రోడ్లకు ఎప్పటికప్పుడు మరమత్తులు చేపట్టకపోగా అలాగే అవసరమైన చోట్ల కొత్తరోడ్ల నిర్మాణాలు జరపకపోతున్న కారణంగా రాకపోకలకు తీవ్రఇబ్బందులు ఎదురవుతున్నాయి. ప్రస్తుతం ప్రధాన రోడ్డు మార్గాలు పెద్ద పెద్ద గుంతలతో అధ్వానంగా తయారయ్యాయి. ఈ రోడ్లపై వాహనాలు నడపడం అంటే డ్రైవర్‌లకు కత్తిమీద సాములా మారుతోందంటున్నారు వాహనదారు. ఆటో రిక్షాలు, బైక్‌లు, కార్లపై ఈ రోడ్డు గుండా ప్రయాణం చేయాలంటేనే జనం జడుసుకుంటున్నారు. ఈ రోడ్డుపై మూడు, నాలుగుసార్లు బైక్‌పై ప్రయాణిస్తే వెన్నునొప్పి తప్పదంటున్నారు. అయితే సంబంధిత ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు ప్రతీఏటా ఈ రోడ్ల నిర్మాణాలు మరమతులకు హామీలు ఇస్తున్నప్పటికీ ఆ హామీలు ఆచరణకు రూపం దాల్చకపోవడం ప్రాధాన్యతను సంతరించుకుంటోంది. గ్రామాలకు ఇప్పటి వరకు కూడా రోడ్డుసౌకర్యం సక్రమంగా లేవన్న ఆరోపణలున్నాయి. ఈ అధ్వాన్నరోడ్లపై ప్రయాణించాలంటే సర్కస్ ఫీట్లను తలపించాల్సి వస్తోందంటున్నారు. ప్రభుత్వం రోడ్ల నిర్మాణానికి పెద్దమొత్తంలో నిధులు విడుదల చేస్తున్నామని ఇస్తున్న హామీలు నీటిమూటలవుతున్నాయంటున్నారు. గత పదేళ్ల నుంచి రోడ్డు భారీ గుంతలతో గందరగోళంగా మారిపోయిందంటున్నారు. ఫత్తేపూర్ అల్ట్రాటెక్ కంపెనీ నుంచి రావులపల్లి వరకు వెళ్లే జనం సర్కస్ ఫీట్లను మరిపించే విధంగా వెళ్లాల్సి వస్తోంది.

### రోడ్డు నిర్మాణ పనులను సత్వరమే పూర్తి చేయాలి.



పత్తేపూర్ అల్ట్రాటెక్ కంపెనీ నుండి రావులపల్లి వరకు రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు ఎమ్మెల్యే యాదయ్య గత సంవత్సరంలో ఎలక్షన్లో హామీ ఇచ్చి ఇప్పటివరకు అదేవిధంగా ఉందని కానీ ఇప్పటి వరకు చేపట్టలేదు. గుంతల రోడ్డుతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి వెంటనే రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని వేడుకుంటున్నారు.

**మహ్మద్ నవాజ్**
**బీఆర్ఎస్ పార్టీ నాయకులు**

# మార్చి 27, 28,29 తేదీల్లో కళాభారతిలో జాతీయ నాటకోత్సవాలు

- ప్రారంభోత్సవానికి ఒడిషా గవర్నర్ కంభంపాటి హరిబాబు
- వివరాలు వెల్లడించిన రైటర్స్ అకాడమీ చైర్మన్ వీవీ రమణమూర్తి

**విశాఖపట్నం,మార్చి 24(ప్రజాక్షేత్రం):**ఈ నెల 27, 28, 29 తేదీల్లో అంతర్జాతీయ నాటక దినోత్సవాలను పురస్కరించుకొని 'లీడర్ విశాఖ జాతీయ నాటకోత్సవాలు 2025' పిఠాపురం కాలనీలోని కళాభారతిలో నిర్వహిస్తున్నట్టు రైటర్స్ అకాడమీ చైర్మన్ వీవీ రమణమూర్తి తెలిపారు.ఈ మేరకు సోమవారం ఉదయం నగరంలోని పౌర గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మూడు రోజు నాటకాల పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం రమణమూర్తి మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాలకు అంతర్జాతీయ స్థాయిలో పేరు వచ్చేలా లీడర్ విశాఖ జాతీయ నాటకోత్సవాలను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. మార్చి 27న గుజరాత్ కు చెందిన రచయిత అర్పిల్ దాగత్ దర్శకత్వంలో 'ఐటెం' నాటకం ఉంటుందన్నారు. అలాగే మార్చి 28న అరుణాచల్ ప్రదేశ్ కు చెందిన రికెన్ న్గోముల్ దర్శకత్వం వహించిన 'ద సేల్ ఆఫ్ లైఫ్' ప్రదర్శన ఏర్పాటు చేశామన్నారు.అదేవిధంగా 29న కేరళకు చెందిన మలయాళ దర్శకులు హిస్నం టోంబో దర్శకత్వం వహించిన ' ద టైగర్ మ్యాన్' ప్రదర్శించనున్నామని చెప్పారు.మొదట రోజు ప్రదర్శనకు ముఖ్యఅతిథిగా ఒడిషా గవర్నర్ కంభంపాటి హరిబాబు విచ్చేయనున్నారన్నారు. ముగింపు రోజున టూరిజం శాఖ మంత్రి కందుల దుర్గేష్, హోంమంత్రి వంగలపూడి అనిత, ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, ప్రముఖులు విచ్చేయనున్నారని తెలిపారు. ఇప్పటికే నాటకాలను తిలకించడానికి ఎంట్రీ పాస్ లపై డిమాండ్ పెరిగిందని, ఉచిత పాస్ లు కావలసినవారు నాంచారయ్య(9849414758), మేడ మస్తాన్ రెడ్డి(9676040165), ఫణి స్వామి (8639445706) ఫోన్ నెంబర్లను సంప్రదించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.తెలుగు నాటకాలను అంతర్జాతీయ స్థాయిలో నిలపడానికి ఈ ప్రదర్శనలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రైటర్స్ అకాడమీ నేతృతంలో అనేక కళా ప్రదర్శనలు ఏర్పాటు చేశామని పాకుడు రాళ్లు, పలికే బంగారమాయే, డొక్క సీతమ్మ,చిన్నారి చేతన వంటి నాటకాలను ప్రదర్శించినటు గుర్తు చేశారు. తెలుగు నాటకాలకు జాతి స్థాయిలో గుర్తింపు తీసుకురావడానికి ఈ ప్రయత్నం అన్నారు.సీనియర్ కళాకారులు,రచయితలు, దర్శకులు,నటులను తీసుకొని రైటర్స్ అకాడమీ ఈ తరహా కళారూపాలను ప్రదర్శిస్తుందని తెలిపారు. ఇక నుండి తెలుగు నాటకానికి అంతర్జాతీయ స్థాయి హోదా వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సమావేశంలో రిటైర్డ్ ఏయు ఫిజిక్స్ ప్రొఫెసర్ కె వి ఎల్ డి ప్రసాద్, రసజ్ఞ వేదిక అధ్యక్షులు డాక్టర్ వేమలి త్రినాధరావు,ప్రముఖ నాటక దర్శకులు నటులు చలసాని కృష్ణ ప్రసాద్,ప్రముఖ నటి రచయిత్రి రాధా రాణి,నవరస ధియేటర్ కార్యదర్శి నవరస మూర్తి, ప్రముఖ కవి రచయిత చిన సూర్యారావు,రిటైర్డ్ లేబర్ కమిషనర్ డీ ఆర్ కిరణ్, విండీస్ నాగేశ్వరరావు,నాటక అభిమానులు పాల్గొన్నారు.




# వేముల గ్రామానికి బస్సు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు

**అధికారులకుప్రజాప్రతినిధులకువినతిపత్రాలుఅందజేసినదక్కనిఫలితం**

**ఎర్రవల్లి,మార్చి 24(ప్రజాక్షేత్రం):**వేముల గ్రామానికి బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్రజలు ముఖ్యంగా విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. బస్సు సౌకర్యం లేకపోవడంతో వారు తమ పనుల కోసం చదువుల కోసం దూర ప్రాంతాలకు వెళ్లలేక అవస్థలు పడుతున్నారు.వేముల గ్రామస్తులు గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని లేదా కనీసం వేముల స్టేజి దగ్గర రిక్వెస్ట్ స్టాప్ అయినా పెట్టాలని ఇదివరకే గద్వాల ఆర్టీసీ డిపో మేనేజర్ కు వినతి పత్రం అందజేశారు.అయినా అధికారులు ఏమాత్రం పట్టించుకోలేదు.మరోసారి వేముల గ్రామస్తులు,గ్రామానికి బస్సు సౌకర్యం లేదా వేముల స్టేజి దగ్గర రిక్వెస్ట్ స్టాఫ్ అయినా పెట్టాలని అల్లంపూర్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే ఎస్ ఏ సంపత్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. అయినా ఇంతవరకు ఫలితం దక్కలేదు.ఇకనైనా అధికారులు ఈ సమస్యకు పరిష్కారం చూపాలని వేముల గ్రామ ప్రజలు కోరుతున్నారు.





## ఎల్లమ్మ సినిమాలో కీర్తి సురేశ్..?

తెలుగు తెరపైకి కనిపించేందుకు కీర్తి సురేశ్ కాస్త టైం తీసుకున్నారు. భోళా శంకర్, దసరా చిత్రాల తర్వాత కీర్తి సురేశ్ తెలుగు తెరపై కనిపించలేదు. ఆమె తెలుగు సినిమాలో కనిపించి ఏడాదిన్నర పైనే అయింది. తాజా సమాచారం ప్రకారం ఆమె తెలుగు సినిమాపై స్పష్టత వచ్చినట్లు తెలుస్తోంది. భోళా శంకర్, దసరా చిత్రాల తర్వాత కీర్తి సురేశ్ తెలుగు తెరపై కనిపించలేదు. ఆమె తెలుగు సినిమాలో కనిపించి ఏడాదిన్నర పైనే అయింది. బాలీవుడ్, కోలీవుడ్ ప్రేక్షకులను మాత్రం అలరించింది. తాజా సమాచారం ప్రకారం ఆమె తెలుగు సినిమాపై స్పష్టత వచ్చినట్లు తెలుస్తోంది. 'బలగం' చిత్రంతో దర్శకుడిగా తొలి అడుగులోనే సినీప్రియుల్ని మెప్పించారు వేణు యెల్దండి. ఆయన తదుపరి సినిమాగా నితిన్‌తో 'ఎల్లమ్మ' పట్టాలెక్కిస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో నాయికగా సాయిపల్లవి కనిపించనున్నట్లు వార్తలొచ్చినప్పటికీ.. డేట్లు సమస్యతో ఆమె తప్పుకొన్నట్లు సమాచారం. ఇప్పుడు ఆ పాత్ర కోసం దర్శకుడు వేణు.. కీర్తి సురేశ్‌ను సంప్రదించారని సమాచారం. ప్రస్తుతం ఈ చిత్ర విషయమై చర్చలు కొనసాగుతున్నాయని.. కీర్తికి ఇప్పటికే కథ వినిపించారని.. త్వరలోనే ఆమె నుంచి సానుకూలంగా స్పందించే అవకాశం ఉందని వార్తలు వస్తున్నాయి. ఒకవేళ అన్నీ అనుకున్నట్లుగా జరిగితే ఇది నితిన్ కీర్తిల కాంబోలో రెండో సినిమా అవుతుంది. వీళ్లిద్దరూ 'రంగ్ దే'లో జంటగా నటించిన సంగతి తెలిసిందే!



## నో డేటింగ్ రూల్ తెలిసి షాక్ అయ్యా!

బాలీవుడ్‌లో గాసిప్స్ ఎక్కువగా వినిపిస్తున్నాయి. ఇక్కడ పుకార్లు అంటే.. రిలేషన్‌షిప్ పుకార్లు అని అర్థం. ఇలా షూటింగ్ మొదలైందో లేదో వెంటనే ఆ సినిమాలో నటిస్తున్న హీరో – హీరోయిన్ మధ్యన ఏదో నడుస్తోందని, రిలేషన్‌లో ఉన్నారు అంటూ పుకార్లు షికార్లు చేస్తాయి. వాటికి తోడు ఆ జంట కూడా అలానే బయట షికార్లు తిరగడంతో అవి ఎక్కువవుతాయి. అలాంటి బాలీవుడ్‌లో ఓ సినిమా టీమ్ 'నో డేటింగ్' షరతు పెట్టింది అంటే నమ్ముతారా? అవును జరిగింది. అయితే ఇప్పుడు కాదు కొన్నేళ్ల క్రితం. ఈ విషయాన్ని కథానాయిక నిధి అగర్వాల్ తెలిపింది. పవన్ కల్యాణ్ 'హరి హర వీరమల్లు' ప్రభాస్ 'ది రాజాసాబ్' సినిమాలతో త్వరలో ప్రేక్షకులను అలరించేందుకు అగర్వాల్ రీసెంట్‌గా ఓ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడింది. ఈ క్రమంలో ఆ సినిమాల విషయాలతోపాటు, కెరీర్ తొలినాళ్లలో జరిగిన విషయాలను గుర్తు చేసుకుంది. అప్పుడే ఈ నో డేటింగ్ విషయం గురించి చెప్పుకొచ్చింది. ''మున్నా మైకేల్' సినిమాతో కెరీర్ మొదలు పెట్టింది నిధి అగర్వాల్. ఆ సినిమాకు ఓకే చెప్పిన తర్వాత టీమ్ కాంట్రాక్ట్ పేపర్ల మీద సంతకం చేయించుకున్నారట. అందులో సినిమాకు సంబంధించిన విధి విధానాలతోపాటు.. మరో ఆసక్తికరమైన విషయం కూడా ఉందట. అదే నో డేటింగ్ రూల్. సినిమా పూర్తయ్యేవరకూ హీరోతో డేట్ చేయకూడదు అనేది ఆ రూల్ సారాంశం. అయితే కాంట్రాక్ట్ మీద సంతకం చేసినప్పుడు నిధి ఆ విషయం చదవలేదట. సినిమా షూటింగ్ జరుగుతున్న కొద్ది రోజుల తర్వాతే ఆ విషయం తెలిసి ఆశ్చర్యపోయిందట. అయితే ఎందుకు అలా రాశారు అని అడగలేద. హీరో – హీరోయిన్లు ప్రేమలో పడితే నటనపై దృష్టి పెట్టరని సినిమా బృందం అనుకొని ఉండొచ్చు అని చెప్పింది నిధి అగర్వాల్. ఆమె చెప్పిందంతా ఓకే కానీ.. బాలీవుడ్‌లో ఇలాంటి రిలేషన్ పుకార్లతోనే సినిమాల ప్రచారం ఎక్కువగా జరుగుతూ ఉంటుంది. మరి ఎందుకలా చేశారబ్బా.



## మొదటి సారి డబుల్ రోల్ లో బన్నీ

'పుష్ప 2' తర్వాత అల్లు అర్జున్ – త్రివిక్రమ్ కాంబినేషన్లో ఒక సినిమా రావాలి. కానీ అది ఆలస్యమయ్యేలా ఉండటంతో అట్లీకి ఛాన్స్ ఇచ్చాడు బన్నీ. అతి త్వరలో దీనిపై అధికారిక ప్రకటన రానుంది. సన్ పిక్చర్స్ సంస్థ నిర్మించనుంది అని సమాచారం.దీని ప్రీ ప్రొడక్షన్ పనులు అన్నీ దుబాయ్ లో జరుగుతున్నాయి. ఇప్పటికే 2,3 సార్లు అల్లు అర్జున్ దుబాయ్ వెళ్లొచ్చారు. ఇప్పుడు కూడా అక్కడే ఉన్నారు. కొద్దిరోజుల్లో తిరిగి ఇండియాకు తిరిగి వస్తారు అని వినికిడి.
ఆ తర్వాత ఈ ప్రాజెక్టుకు సంబంధించిన పూజా కార్యక్రమాలు నిర్వహించే అవకాశం ఉంది. అల్లు అర్జున్ ఈ సినిమా కోసం రూ.250 కోట్లు పారితోషికం అందుకోబోతున్నారు అని ప్రచారం జరిగింది. దర్శకుడు అట్లీ కూడా రూ.100 కోట్లు డిమాండ్ చేస్తున్నట్లు వార్తలు వచ్చాయి. ఇక ఈ సినిమాలో బన్నీ డబుల్ రోల్ చేస్తారని ఇన్సైడ్ టాక్ నడుస్తుంది. ఆ రెండు పాత్రల్లో ఒకటి పాజిటివ్ రోల్..
ఇంకోటి పూర్తిగా నెగిటివ్ షేడ్స్ తో ఉంటుందట. అలా అని అది విలన్ టైపు రోల్ కాదట. కానీ ఇందులో ఆ నెగిటివ్ రోల్ కి మించి ప్రతినాయకుడు ఉండదు అని తెలుస్తుంది. అట్లీ సినిమాల్లో హీరోలు దాదాపు డబుల్ రోల్స్ చేస్తుంటారు.
'మెర్సల్' 'బిగిల్' 'జవాన్' వంటి సినిమాల్లో హీరోలు డబుల్ రోల్స్ చేశారు. అయితే అల్లు అర్జున్ కి మాత్రం డబుల్ రోల్ చేయడం అనేది.. కెరీర్లో మొదటిసారి అవుతుంది.



## మార్పులు చేసుకోని అంగీకరిస్తా..

సందీప్‌రెడ్డి వంగా దర్శకత్వంలో వచ్చిన 'అర్జున్ రెడ్డి' సినిమాతో గుర్తింపు తెచ్చుకుంది షాలినీ పాండే. ప్రీతి పాత్రలో అందరినీ మెప్పించింది. సందీప్‌రెడ్డి వంగా దర్శకత్వంలో వచ్చిన 'అర్జున్ రెడ్డి' సినిమాతో గుర్తింపు తెచ్చుకుంది షాలినీ పాండే. ప్రీతి పాత్రలో అందరినీ మెప్పించింది. అయితే ఆ సినిమాలోని నటీనటుల పాత్రలను ఎంతో మంది విమర్శించారు. హీరోయిన్ పాత్ర వీక్ అని పోస్ట్‌లు పెట్టారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న షాలిని ఆ పాత్ర గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'డబ్బా కార్టెల్' సిరీస్‌లో బలమైన మహిళగా కనిపించిన తర్వాత కూడా షాలినీ మరోసారి 'అర్జున్ రెడ్డి' లాంటి సినిమాను అంగీకరిస్తారా అనే ప్రశ్నకు ఆమె స్పందించారు. ''నేను కెరీర్ ప్రారంభించిన తొలినాళ్లలో నటించిన సినిమా అది. ఇప్పుడు దాని గురించి ఆలోచిస్తే అమాయకంగా అనిపిస్తోంది. నా పాత్ర మరింత బలంగా చేయొచ్చేమో అని అనుకుంటున్నా. మరోసారి అలాంటి అవకాశం వస్తే నో చెప్పను. దానిపై మరింత అవగాహన పెంచుకొని యాక్ట్ చేస్తాను. అప్పటికంటే ఇప్పుడు నటిగా పరిణితి చెందాను కాబట్టి వేరియేషన్ చూపిస్తాను. నిజాయతీగా చెప్పాలంటే దర్శకుడితో మాట్లాడి కొన్ని మార్పులు చేయించుకొని అంగీకరిస్తా'' అని అన్నారు.

PRINTED, PUBLISHED AND OWNER BY K PRAVEEN KUMAR, PRINTED AT M R PUBLICATIONS, #631880, VANASTHALIPURAM, RANGA REDDY (DIST), HYDERABAD, TELANGANA 500070.
PUBLISHED AT H.NO. 250 SHANKAR PALLY, RANGA REDDY, HYDERABAD, TELANGANA 501203. EDITOR : K PRAVEEN KUMAR. PHONE NUMBER 9177920459,
EMAIL ID : PRAJAKSHETRAM1@GMAIL.COM, HTTPS://PRAJAKSHETRAM.IN, RNI NO. TELTEL/12330